RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 66 | ఆదివారం, ఏప్రిల్ 7, 2024 | పేజీలు : 4

### కేబుల్ బ్రిడ్జిపై ఫోటోలు దిగుతుండగా ఘోర ప్రమాదం..

హైదరాబాద్: మాదాపూర్ కేబుల్ బ్రిడ్జిపై శుక్రవారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం సంభవించింది. కేబుల్ బ్రిడ్జిపై ఫొటోలు దిగుతున్న ఇద్దరు వ్యక్తులను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కారు ఢీకొని అనిల్ (25) అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతూ మరో వ్యక్తి ఆస్పత్రిలో చనిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సిసిటివీ ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఈనెల 10న సిరిసిల్లో...

## బండి సంజయ్ దీక్ష



హైదరాబాద్: తెలంగాణను పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రాష్ట్రంలో రైతుల దుస్థితికి ప్రధాన కారణమని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆరోపించారు. 30 లక్షల ఎకరాల్లో పంట నష్టపోతే ఏనాడూ సాయమందించని కెసిఆర్ సిగ్గు లేకుండా రైతులపట్ల ప్రేమను ఒలకబోస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ మోసపూరిత పార్టీలేనని, రైతులు, నేతన్నల దుస్థితికి రెండు పార్టీలే కారణమని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని నేతన్నల దుస్థితికి నిరసనగా వారిని ఆదుకోవాలనే ప్రధాన డిమాండ్‌తో ఈనెల 10న సిరిసిల్లో 'దీక్ష' చేయనున్నట్లు బండి సంజయ్ ప్రకటించారు. కాగా నయీం ఆస్తులపై విచారణ జరపడంతో పాటు ఆస్తులను దోచుకున్న కెసిఆర్ కుటుంబంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు అవగాహనతో వెళుతున్నాయని విమర్శించారు. బిఆర్ఎస్ అవినీతిపై రాష్ట్ర సర్కార్ చర్యలు తీసుకోదని, కాళేశ్వరం అక్రమాలపై కెసిఆర్ కుటుంబంపై కేసులు పెట్టదని ఆక్షేపించారు. అందుకు ప్రతిఫలంగా ఆరు గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని అసెంబ్లీలో బిఆర్ఎస్ నిలదీయలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలేది లేదని హస్తం పదేపదే చెబుతుందని, మరి కెసిఆర్ కుటుంబమే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఉందంటున్నారు కదా, మరి ఎందుకు వాళ్లను అరెస్ట్ చేయడం లేదని బండి సంజయ్ అన్నారు. రెండు పార్టీలు లోపల కుమ్మక్కై పైన డ్రామాలాడుతున్నయని ప్రజలు గమనించాలని బండి సంజయ్ అన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో...

## ముస్లిం లీగ్ ముద్ర

### ఇక వాళ్లది ఫ్లాప్ షోనే

\- ప్రధాని మోదీ

ఘజియాబాద్: లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో భారతీయ జనతా పార్టీ స్పీడును పెంచింది. మూడో సారి అధికారమే లక్ష్యంగా ప్రధాని మోదీ రంగంలోకి దిగి.. ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. తాజాగా.. ప్రధాని మోదీ ఉత్తరప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. శనివారం ఢిల్లీ రోడ్డులోని రెయిన్‌బో పబ్లిక్ స్కూల్ సమీపంలోని ఓల్డ్ రాధా స్వామి సత్సంగ్ భవన్‌లో సహరాన్‌పూర్‌లోని బీజేపీ అభ్యర్థి రాఘవ్ లఖన్‌పాల్, ఆ పార్టీ కైరానా అభ్యర్థి ప్రదీప్ చౌదరికి మద్దతుగా సహరాన్‌పూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. కాంగ్రెస్ మేనిఫెస్టోపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ముస్లిం లీగ్ తో పోల్చిన ప్రధాని మోదీ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ముస్లిం లీగ్‌లో ఉన్న ఆలోచననే కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రతిబింబిస్తుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పూర్తిగా ముస్లిం లీగ్ ముద్ర ఉంది. ఈ ముస్లిం లీగ్ మ్యానిఫెస్టోలోని మిగిలిన భాగాలపై వామపక్షాలు పూర్తిగా ఆధిపత్యం చెలాయించాయి.." అంటూ ప్రధాని మోదీ విమర్శించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌లపై ప్రధాని విరుచుకుపడ్డారు. యూపీకి చెందిన ఇద్దరు కుర్రాళ్ల ఫ్లాప్ మళ్లీ విడుదలైందంటూ ఎద్దేవా చేశారు. వాళ్లిద్దరిని ఎవరూ పట్టించుకోరంటూ పేర్కొన్నారు. తాము మూడోసారి అధికారంలోకి వస్తామంటూ పేర్కొన్నారు. ఇండియా అలయన్స్ కమీషన్ల కోసమేనంటూ పేర్కొన్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను



కూడా ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రశంసించారు. పదేళ్ల క్రితం సహరన్‌పూర్‌లో ఎన్నికల ర్యాలీ కోసం వచ్చానని, 2014లో దేశం నిరాశా నిస్పృహలతో సతమతమవుతున్న ఆ రోజును గుర్తుచేసుకుని హామీ ఇచ్చానని మోదీ చెప్పారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రతి పరిస్థితిని మార్చేందుకు కృషిచేశానన్నారు. అప్పట్లో మన భారతదేశం ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా ఉండేదని.. కేవలం 10 ఏళ్లలో భారత్‌ను ప్రపంచంలోనే 5వ అతిపెద్ద శక్తిగా మార్చామన్నారు. 140 కోట్ల మంది దేశప్రజల ఓట్ల బలం వల్లే ప్రపంచంలో భారత్ వాణి వినిపిస్తోందని, అందుకే దేశంలోని నలుమూలల నుంచి సమైక్య వాణి వినిపిస్తోందని మోదీ వివరించారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొందని.. మరోసారి గెలుపు ఖాయమని పేర్కొన్నారు.

## కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎంఎల్ఏ అభ్యర్థిగా శ్రీ గణేష్

హైదరాబాద్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీ గణేష్ పేరును తాజాగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ పేరును అధికారికంగా ఏఐసిసి విడుదల చేసింది. గత ఎన్నికల్లో బిజెపి నుంచి పోటీచేసిన నారాయణన్ శ్రీగణేశ్‌ను హస్తం పార్టీ తన అభ్యర్థిగా ప్రకటించడం విశేషం. ఈమేరకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన బిఆర్ఎస్ నేత లాస్య నందిత ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన కారు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఎన్నికల్లోనే ఈ స్థానానికి కూడా ఉప ఎన్నిక నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించింది. మరోవైపు బిఆర్ఎస్, బిజెపిలు ఇంకా తమ అభ్యర్థులను ప్రకటించలేదు. మాజీ మంత్రి జె.గీతారెడ్డి



శిష్యుడు శ్రీగణేశ్ మాజీ మంత్రి జె.గీతారెడ్డి శిష్యుడిగా సుపరిచితుడైన శ్రీగణేశ్ 2014 ఎన్నికల్లో కంటోన్మెంట్ నుంచి కాంగ్రెస్ టికెట్ కోసం యత్నించారు. 2018 ఎన్నికల్లోనూ విశ్వప్రయత్నం చేశారు. అయితే ఆయనకు రెండుసార్లు నిరాశే ఎదురైంది. దాంతో చివరి నిమిషంలో కాషాయ కండువా కప్పుకొని, గత ఎన్నికల్లో బిజెపి టికెట్ తెచ్చుకున్నారు.

ప్రతి మహిళకు ఏడాదికి...

## రూ.లక్ష ఆర్థిక సాయం

తుక్కుగూడ: మహిళలు ఆర్థికంగా బలపడితే దేశ ముఖచిత్రమే మారుతుందని.. అందుకే కాంగ్రెస్ పార్టీ మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిందని రాహుల్ గాంధీ అన్నారు. శనివారం సాయంత్రం తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొని జాతీయస్థాయి మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది నెలల క్రితం ఇక్కడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ గ్యారంటీలను ప్రకటించామని.. ఇప్పుడు జాతీయస్థాయి గ్యారంటీలను ప్రకటించేందుకు వచ్చానన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. దేశంలోనూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పారు. మహిళలకు న్యాయ్ పేరుతో దేశంలో ప్రతి నిరుపేద కుటుంబంలోని మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు ఇస్తామని తెలిపారు. నేరుగా మహిళా బ్యాంకు అకౌంట్ లో డబ్బులు జమా చేస్తామని చెప్పారు. దేశంలోని యువతకు ఏడాదికి రూ.లక్ష వేతనం వచ్చేలా ఉపాధి కల్పిస్తామన్నారు. యువతకు నెలకు రూ.8,500తో సంవత్సరం పాటు శిక్షణ ఇస్తామని రాహుల్ గాంధీ హామి ఇచ్చారు.



## కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసిన రాహుల్ గాంధీ



హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల జరుగనున్న క్రమంలో తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేశారు. న్యాయపత్రం పేరుతో రాహుల్ విడుదల చేసిన మేనిఫెస్టోలో 5 గ్యారెంటీలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. జనజాతర సభకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చారు.

చర్లపల్లి జైలులో చిప్పకూడు తినిపిస్తా బిడ్డా...

## కెసిఆర్ కు సీఎం రేవంత్ వార్నింగ్

హైదరాబాద్: పదేళ్ల కేసీఆర్ పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. తెలంగాణను నాశనం చేశారని సిఎం మండిపడ్డారు. శనివారం సాయంత్రం తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కెసిఆర్ పై నిప్పులు చెరిగారు. కూతురు జైలుకు వెళ్లింది.. కాలు విరిగిందని బాధలో ఉంటాడని.. ఇన్నిరోజులు కెసిఆర్ పట్ల మర్యాదగా ఉంటూ వచ్చామని.. ఇక నుంచి ఊరుకునేది లేదన్నారు. " ఏదిపడితే అది, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే.. నేను జానారెడ్డిని కాదు.. రేవంత్ రెడ్డిని.. చర్లపల్లి జైలులో చిప్పకూడు తినిపిస్తా బిడ్డ" అంటూ కెసిఆర్ కు రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టలేదు కాని.. కేసీఆర్‌కు ఆయన కుటుంబానికి



చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తాన సీఎం రేవంత్ అన్నారు. బిఆర్ఎస్ ను బొంద పెట్టామని.. అదే ఉత్సాహంతోనే బిజెపిని కూడా ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మా 100 రోజుల పాలన నచ్చితే 14 ఎంపి సీట్లను గెలిపించాలని ఆయన కోరారు. ఢిల్లీలో కాంగ్రెస్ జండా ఎగురబోతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు.

## మతం పేరుతో బిజిపి చిచ్చుపెడుతోంది: షర్మిల

కడప: మతం పేరుతో బిజేపి ప్రజల్లో చిచ్చు పెడుతోందని ఏపి పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. శనివారం కడప జిల్లాలో ఎన్నికల ప్రచారంలో బాగంగా షర్మిల మాడ్లాడుతూ వైఎస్సార్ బీజేపీ కి ఎప్పుడు వ్యతిరేకి అని, మతం పేరుతో చిచ్చు పెట్టేది బీజేపీఅని, వైఎస్సార్ కొడుకు జగన్ మోహన్ రెడ్డి బీజేపీ కి బానిసగా మారారని ఆరోపించారు.ముస్లీం పక్షాన నిలబడేది కాంగ్రెస్ మాత్రమే అన్నారు.చంద్రబాబు,జగన్ ఇద్దరు ముస్లీం ల పక్షాన లేరన్నారు. బీజేపీ రాష్ట్రానికి ఎం చేసిందని వీళ్ళు బానిసలు అయ్యారో చెప్పాలన్నారు. విభజన హామీలు ఒక్కటి సైతం బీజేపీ నెరవేర్చలేదని, హోదాపై బీజేపీ మోసం చేసిందన్నారు.వైఎస్సార్ బ్రతికి ఉంటే కడప స్టీల్ ఎప్పుడో పూర్తి అయ్యేదని, కడప స్టీల్ ను శంకుస్థాపన ప్రాజెక్ట్ కింద మార్చారని, మూడు సార్లు శంకుస్థాపన చేశారన్నారు. స్థానిక ఎంపీ అవినాష్ రెడ్డి ఒక్క రోజు కూడా కడప స్టీల్ మీద మాట్లాడలేదన్నారు. కడప - బెంగళూర్ రైల్వే లైన్ వైఎస్సార్ ఆశయం అని తెలిపారు.

## సంపాదకీయం

# ప్రతిష్ఠకు మచ్చ ఫోన్ ట్యాపింగ్...!

టెలిఫోన్ కాదు కదా కనీసం సరైన రవాణా వసతి కూడ లేని మారుమూల ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సి. మాధవరెడ్డి లోక్?సభలో 1980లలో తాను టెలిఫోన్ల టాపింగ్‌పై లేవనెత్తిన ఒక ప్రశ్న దేశ రాజకీయాలలో దుమారం రేపుతూ ఒక ముఖ్యమంత్రి పదవికి ఎసరు తెచ్చింది. రాజీవ్ గాంధీ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి జనతాదళ్ సభ్యుడు మధుదండావతేతో కలిసి మాధవరెడ్డి లెవనెత్తిన ఈ అంశం చివరకు స్వంత పార్టీ ముఖ్యమంత్రి రామకృష్ణాహెగ్డే పదవికి ఎసరు తెచ్చిపెట్టింది. నైతిక విలువల నాయకుడిగా పేరు కల్గిన దిగవంత హెగ్డే తన రాజకీయ ప్రత్యర్థి దేవగౌడకు రాజధానిలో ఎంత వరకు ప్రాబల్యం ఉందో తెలుసుకోవడానికి అతని ఫోనును ట్యాపింగ్ చేసారని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. టెలిఫోన్ల ట్యాపింగ్ అనేది నూతనంగా ఏమీ కాకున్నా, అది బహిర్గతమైన ప్రతిసారి రాజకీయ దుమారం చెలరేగడం షరా మాములే. ప్రస్తుతం తెలంగాణలో చర్చనీయంశంగా మారిన టెలిఫోన్ ట్యాపింగ్ తీరు ఇప్పటి వరకు వెలుగులోకి వచ్చిన దాని కంటె విభిన్నమైంది. ఒక సంప్రదాయక భద్రతాపరమైన నియమాన్ని రాజకీయ శక్తులు దుర్వినియోగం చేసిన విధానం ఆందోళన కలిగిస్తున్నది. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందే కొద్దీ సంభాషణలను వినడం లేదా రికార్డు చేయడం సులభతం˜మవుతూ ఒకప్పుడు జిల్లా ఎస్పీలకు కూడా లేని ఈ అధికారం ఇప్పుడు ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులకు కూడ విస్తృతంగా లభిస్తున్నది. ఇది ఆందోళనకరం. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ల్యాండ్ లైన్లు కనుమరుగవుతూ మొబైల్ ఫోన్ వ్యవస్థ పెరిగిన తర్వాత అనుమతులు, సర్వీసు ప్రొవైడర్లు వగైరాలతో సంబంధం లేకుండా నేరుగా దొంగచాటుగా వినే అవకాశం దక్కింది. కేవలం అత్యున్నత నిఘా స్థాయిలో మాత్రమే వాడే ఐఎంఎస్?ఐ విధానాన్ని కూడా కార్పొరేట్లు, పాలకపక్షాలు సునాయసంగా వాడుతున్నాయంటే విస్మయం కలిగిస్తుంది. దేశవిదేశాల నుంచి నిత్యం వచ్చే కొన్ని లక్షలాది ఫోన్ కాల్స్, ఇంటర్నెట్ సందేశాలను భారతీయ నిఘా వర్గాలు పరిశీలిస్తూ, అవసరమైనప్పుడు సంబంధిత ప్రభుత్వ వర్గాలను అప్రమత్తం చేస్తుండడం ఒక సంప్రదాయక భద్రతపరమైన నియమం. భారతదేశంలో ప్రతి రోజు దాదాపు పది లక్షలకు పైగా ఫోన్ కాల్స్?ను కేంద్ర ప్రభుత్వ అధ్వర్యంలోని పది నిఘా సంస్థలు ట్యాపింగ్ చేస్తుండగా, అందులో విదేశాలలోని భారతీయ ఎంబసీలలో కేంద్రీకృతమై ఉండే 'రా' నిఘా విభాగం కూడా ఒకటి, ఇందులో పని చేసే అధికారులందరూ కూడా విధి నిర్వహణలో చిత్తశుద్ధి కలిగిన వారుగా పేరుంది. వీరికి తోడుగా అదనంగా రాష్ట్రాల పోలీసులు కూడా ట్యాపింగ్ చేస్తుంటారు. జాతి భద్రత, శ్రేయస్సు కోసం ఉగ్రవాదులు, నేరస్థులపై దృష్టి సారించవల్సిన నిఘా నేత్రాన్ని పాలకుల విధానాలను విమర్శించే వారిపై ఎక్కుపెట్టడం పాలకులకు మామూలు విషయమే. కానీ శాంతిభద్రతలు రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి పోలీసులకు కూడా అవకాశం ఉండడంతో ఈ రకమైన దుర్వినియోగం జరుగుతుంది. దేశంలో ఫోన్లు, మెసేజ్‌లను టాపింగ్ చేసే అగ్రరాష్ట్రాలలో తెలంగాణ కూడా ఒకటి అనేది మరిచిపోకూడదు. నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్‌లో రాజకీయాలు, నేరాలతో ఎలాంటి సంబంధం లేని ఒక యువతి ఫోన్‌ను ట్యాప్ చేసిన సంఘటన మొదలు మహారాష్ట్రలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం పతనం, తెలంగాణలోని తాజా పరిణామాల వరకు రాష్ట్రాలలో దీన్ని ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో అవగతమవుతుంది. ఒక్క ఫోన్లే కాదు, ఇతర విధానాల ద్వారా కూడా సమాచారాన్ని సేకరించే చట్టబద్ధ వ్యవస్థకు 2011 లోనే భారతదేశం నాంది పలికింది. దీని ద్వారా సర్వీస్ ప్రొవైడర్లతో సంబంధం లేకుండా, శాంతిభద్రతలు రాష్ట్రాల ఆంశమైనప్పటికీ రాష్ట్రాలతో ప్రమేయం లేకుండా నేరుగా కేంద్రమే ఫోన్లు, మెసేజ్‌లు, మెయిల్స్, ఫోటోలు... వగైరా సర్వం సేకరించే సెంట్రల్ మానిటరింగ్ సిస్టం (సిఎంఎస్) విధానాన్ని రూ. 800కోట్లతో ప్రారంభించింది. సిఎంఎస్ విధానం ఎదుటివారికి తెలియకుండా వారి ఫోన్ల సంభాషణను, మెసేజ్‌లను, ఫోన్?లోని ప్రతి ఆంశాన్ని గమనిస్తూ నిక్షిప్తం చేస్తుంది. నాట్ గ్రిడ్ విధానం అనేది పౌరునికి సంబంధించిన 21 రకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోగలుగుతుంది. అదే విధంగా నెట్రా అనేది ఒక్క సామాజిక మాధ్యమాలలోనే కాదు, ఒక కంప్యూటర్?లో ఏవేం ఉందో తెలుసుకోగలుగుతుంది. వ్యక్తిగత గోప్యతను హరించే ఈ మూడు నిఘా విధానాలు కూడ భారతదేశంలో చట్టబద్ధంగా అమలులో ఉన్నాయి. దేశ సరిహద్దు అవతలి శత్రువుపై వినియోగించాల్సిన నిఘా పరిజ్ఞానాన్ని పాలకులు కానీ శాంతిభద్రతలు రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి పోలీసులకు కూడా అవకాశం ఉండడంతో ఈ రకమైన దుర్వినియోగం జరుగుతుంది.

## నియంతృత్వ మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి: పొన్నం



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం తుక్కుగూడలో కాంగ్రెస్ నిర్వహించిన జనజాతర సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తోడు దొంగల్లా బిజెపి, బిఆర్ఎస్ లు తిరుగుతున్నాయని విమర్శించారు. పదేళ్లు సిఎంగా పనిచేసిన కెసిఆర్.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. కెసిఆర్ భాషను చూసి ప్రజలే తిరుగబడతారన్నారు. అసెంబ్లీకి రాని వ్యక్తి.. జిల్లాల బాట పట్టారని మండిపడ్డారు. లోక్ సభ ఎన్నికల్లో నియంతృత్వ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పొన్నం అన్నారు. రాష్ట్రంలో అన్ని ఎంపి స్థానాలను కాంగ్రెస్ గెలవాలన్నారు. ప్రజాప్రభుత్వాన్ని తెలంగాణ ఏర్పాటు చేశామని.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో దేశంలో మార్పునకు శ్రీకారం చుట్టబోతోందని మంత్రి పొన్నం అన్నారు.

## ఇద్దరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి: కెటిఆర్

హైదరాబాద్: ఇతర పార్టీల నేతల్ని చేర్చుకోవడం ప్రారంభించిందే కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కెటిఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులపై మనసు మార్చుకున్నట్లు కనిపిస్తోందని కెటిఆర్ తెలిపారు. ఎంపి, ఎమ్మెల్యేలు పార్టీ మారితే సభ్యత్వం రద్దు అనే హామీని ప్రకటించిందన్నారు. పదో షెడ్యూల్ చట్ట సవరణ హామీ స్వాగతించదగినది అని కెటిఆర్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ఎప్పటిలాగే చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ విధానాలు ఉంటాయన్నారు. ఇద్దరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ చేర్చుకుంది.. అందులో ఒక ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపి టికెట్ ఇచ్చిందని కెటిఆర్ తెలిపారు. హామీలపైన నిబద్ధత ఉంటే ఈ అంశంపై రాహుల్ మాట్లాడాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇద్దరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని పేర్కొన్నారు. ఇద్దరు ఎమ్మెల్యేలను అనర్హులని స్పీకర్ ప్రకటించాలన్నారు. చెప్పిందే చేస్తాం.. అబద్ధాలు చెప్పబోమని కాంగ్రెస్ నిరూపించుకోవాలని కెటిఆర్ సూచించారు.



## కేజ్రీవాల్‌కు పెద్ద ఊరట.. ఎఫ్ఐఆర్‌ను తిరస్కరించిన గోవా కోర్టు

న్యూఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో జైలులో ఉన్న ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు గోవా కోర్టు నుంచి ఊరట లభించింది. కేజ్రీవాల్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను గోవా కోర్టు శనివారం తిరస్కరించింది. 2017 గోవా ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ అందరి దగ్గర డబ్బులు తీసుకోండి కానీ ఓటు మాత్రం చీపురు గుర్తుకే వేయండి అని ఓటర్లకు సూచించడం వివాదానికి దారి తీసింది. ఈ ప్రసంగానికి సంబంధించి గోవా పోలీస్ స్టేషన్‌లో కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. ప్రాతినిధ్య చట్టం, భారతీయ శిక్షాస్మృతి (ఐపీసి) సెక్షన్ 171 (ఇ) లంచానికి సంబంధించిన కేసు నమోదైంది. దీనిపై జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ నవంబర్‌లో ఆయనకు సమన్లు జారీ చేశారు. 2017,2022 లో జరిగిన గోవా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ఆప్ 2017లో ఒక్క సీటు కూడా గెలవలేక పోయినా, 2022లో మాత్రం రెండు సీట్లు గెలుచుకుంది. ఈ కేసు విచారణ దాదాపు 7 ఏళ్లు సాగింది. చివరికి శనివారం కీలక తీర్పు వివరిస్తూ ఎఫ్ఐఆర్‌ను గోవా కోర్టు తిరస్కరించింది.



## ఇందిరమ్మ ఇళ్లకు హడ్కో నిధులు

హైదరాబాద్: తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధుల కొరత తీరనున్నది. రాష్ట్ర ప్రభుత్వం పూచీకత్తుపై తొలి దశలో రూ. 3000 కోట్లను రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థకు రుణం ఇచ్చేందుకు హడ్కో అంగీకరించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున ఏటా 4.50 లక్షల ఇళ్లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత నెలలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ప్రారంభించింది. లోక్ సభ ఎన్నికలు ముగిసిన తరువాత అధికారికంగా ప్రకటించాలని నిర్ణయించింది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చట్టింది. నిధుల కొరత రాకుండా హడ్కో నుంచి రుణం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పట్టణ ప్రాంతంలో నిర్మించే ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది. కేంద్ర నుంచి ఈ మొత్తాన్ని కూడా సేకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఇళ్ల నిర్మాణానికి దశల వారీగా రుణం ఇవ్వాలని కూడా హడ్కో నిర్ణయించింది. తొలి దశలో రూ. 850 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయని సమాచారం. ఇందిరమ్మ ఇళ్లను ఇళ్లు లేని వారికి ఇస్తారా, లేక ఇళ్లు లేని మహిళల పేరిటే ఇస్తారా? అన్నది శేష ప్రశ్న. ఎందుకంటే ఒంటరి పురుషులు, వృద్ధులను లెక్కలోకి తీసుకోరా అన్నది కొందరి ప్రశ్న.




## దొంగ పాస్‌పోర్టులు అమ్మి రాజకీయాల్లోకి రాలేదు: ఉత్తమ్

**కరీంనగర్:** కరీంనగర్ పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం కాంట్రాక్టర్లను దోచుకుని రాజకీయం చేయడం లేదని విమర్శించారు. శనివారం గాంధీ భవన్ లో ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... దొంగ పాస్‌పోర్టులు అమ్మి రాజకీయాల్లోకి రాలేదని కెసిఆర్ పై ఫైరయ్యారు. తెలంగాణలో ఇవాళ ఉన్న పరిస్థితికి కారణం కెసిఆరేనని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో కెసిఆర్ ను జనమే బొంద పెడతారన్నారు. రాష్ట్ర పరిస్థితిపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడే దమ్ము కెసిఆర్‌కు లేదన్నారు. త్వరలో బిఆర్ఎస్ మొత్తం ఖాళీ అవుతుందని చెప్పారు. 25మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరబోతున్నట్లు కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి ఉత్తమ్.



## అధికారంలోకి వస్తే 25 గ్యారంటీలను అమలు చేస్తాం: ఖర్గే

న్యూఢిల్లీ: తమ పార్టీ అధికారంలోకి వస్తే 25 గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చెప్పారు. శనివారం జైపూర్ లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్యారంటీలను అమలు చేస్తామని తాము హామి ఇచ్చామని.. ప్రధాని మోడీలా తాము అబద్ధాలు చెప్పడం లేదన్నారు. మోడీ అనేక గ్యారంటీలను ప్రకటించారని, ఇప్పటివరకు ఆయన ఏ గ్యారంటీని పూర్తిగా అమలు చేశారని మిమ్మల్ని అడగాలనుకుంటానన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ.. గత 10 ఏళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని.. మరి, 20 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా? లేదా? అని ప్రజలనుద్దేశించి ఖర్గే అడిగారు. బెదరింపులతో ప్రతిపక్ష నేతలు బిజెపిలో చేరుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ అన్నారు. నేడు మన దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని..మన రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆమె చెప్పారు.



# ఇచ్ఛాపురం... వార్ వన్ సైడేనా

**శ్రీకాకుళం:** రాష్ట్రంలో శివారు నియోజకవర్గం ఇచ్ఛాపురం. పక్క రాష్ట్రం ఒడిశాకు అనుకుని ఉండే ఈ నియోజకవర్గానికి రాజకీయంగా ఎంతో ప్రాధాన్యం ఉంది. ముఖ్యంగా సీఎం జగన్.. ఆయన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖరర్‌రెడ్డిని విజయతీరాలకు చేర్చిన పాదయాత్రల విజయోత్సవానికి వేదికైంది ఇచ్ఛాపురమే. అందుకే ఇచ్ఛాపురం అంటే వైఎస్ ఫ్యామిలీకి ఎంతో సెంటిమెంట్. ఆంధ్రా-ఒడిశా బోర్డర్‌లో ఉన్న నియోజకవర్గం. మన రాష్ట్రాన్ని ఉత్తర భారతదేశంతో అనుసంధానం చేసే చక్కని ప్రదేశం. ఒకవైపు సముద్ర తీరం.. మరోవైపు జాతీయ రహదారి.. మధ్యలోని అందమైన ఉద్దానం ప్రాంతం. పచ్చని కొబ్బరి తోటలతో చాలా అహ్లాదం ఉంటుంది ఇచ్ఛాపురం నియోజకవర్గంలో?. ప్రశాంతమైన? నిష్కంళక వాతావరణం ఉంటుంది.. ఇంకా చెప్పాలంటే ముఖ్యమంత్రి జగన్ కుటుంబానికి సెంటిమెంట్ పరంగా ఇచ్ఛాపురం ఎంతో ముఖ్యం. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి? ప్రస్తుత సీఎం జగన్ చేసిన పాదయాత్రలు.. వీరిద్దరికి మధ్యలో వైసీపీ విజయానికి వైఎస్ షర్మిల చేసిన పాదయాత్ర విజయోత్సవ వేడుకలు ఇచ్ఛాపురంలోనే నిర్వహించారు. ఇచ్ఛాపురంలో పాదయాత్ర ముగించిన తర్వాత జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు వైఎస్ రాజశేఖరరెడ్డి. నేటి సీఎం జగన్?. ఆ కుటుంబానికి అంతటి ప్రాధాన్యం ఉన్న ఇచ్ఛాపురంలో ఒక్కసారి కూడా వైసీపీ గెలవలేదు. అంతేకాదు.. గత నాలుగు దశాబ్దాల్లో 9సార్లు ఎన్నికలు జరిగితే ఒక్కసారి మాత్రమే టీడీపీ ఓడిపోయింది. అదీ 2004లో వైఎస్ పాదయాత్ర ఎఫెక్ట్ బాగా పనిచేయడంతో కాంగ్రెస్ విజయం సాధించింది. 1983 నుంచి ఇప్పటివరకు ఒక్కసారి తప్ప మిగిలిన 8 సార్లు టీడీపీ అభ్యర్థులే ఇచ్ఛాపురంలో గెలుస్తూ వస్తున్నారంటే ఈ నియోజకవర్గంలో ఆ పార్టీకి ఎంతటి పట్టుందో చెప్పొచ్చు. ఈ నియోజకవర్గం పరిధిలో మొత్తం నాలుగు మండలాలు ఉన్నాయి. ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాలు.. 2 లక్షల 67 వేల 108 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో లక్ష 30 వేల 130 మంది పురుష ఓటర్లు ఉండగా, లక్ష 36 వేల 961 మహిళా ఓటర్లు ఉన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బెందాళం అశోక్.. తన సమీప ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి పిరియా సాయిరాజ్ పై 7వేల 145 ఓట్ల తేడాతో విజయం సాధించారు. గత రెండు ఎన్నికల్లోనూ వరుసగా గెలుస్తూ వస్తున్న అశోక్ వచ్చే ఎన్నికల్లో మళ్లీ టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగారు. ఈసారి హాట్రిక్ కొట్టడం ఖాయమనే ధీమాగా ఉన్నారు ఎమ్మెల్యే అశోక్. ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని.. ఇచ్ఛాపురంలో తాను.. రాష్ట్రంలో టీడీపీ గెలవడం ఖాయమంటున్నారు అశోక్. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఆరు సామాజిక వర్గాల ప్రభావం ఎక్కువ. జనాభా పరంగా రెడ్డిక, యాదవ, మత్సకార సామాజిక వర్గాలు తొలి మూడు స్థానాల్లో ఉండగా, కళింగ, బెంతు ఒరియాలు, శ్రీశయన సామాజిక వర్గాలు ఓట్లు ఎన్నికల్లో ప్రభావం చూపుతాయి. అయితే ఏ ఒక్క కులానికి పూర్తిస్థాయిలో మెజార్టీ లేకపోవడం.. అన్ని కులాలు బీసీ వర్గానికే చెందడంతో తొలి నుంచి టీడీపీ హవా చూపుతోంది. టీడీపీ ఆధిపత్యానికి చెక్ చెప్పేందుకు అప్పట్లో కాంగ్రెస్, ఇప్పుడు వైసీపీ యాదవ, కళింగ సామాజికవర్గాలకు అవకాశాలు ఇచ్చినా, మిగతా కులాల మద్దతుతో కంచుకోటను కాపాడుకుంటూ వస్తోంది టీడీపీ. ఐతే ఈసారి ఎలాగైనా టీడీపీ కోటను బద్దలుకొట్టాలనే ఉద్దేశంతో తొలిసారిగా మహిళను బరిలోకి దింపింది అధికార పార్టీ. గత ఎన్నికల్లో ఓడిన మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌కు బదులుగా ఈసారి ఆయన సతీమణి విజయకు అవకాశం ఇచ్చింది. పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెడతానని.. ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని సీఎం జగన్‌కు గిఫ్ట్‌గా ఇస్తానని చెబుతున్నారు వైసీపీ అభ్యర్థిని పిరియా విజయ. ఇచ్ఛాపురం చరిత్రలో అసెంబ్లీకి పోటీ చేస్తున్న రెండో మహిళా అభ్యర్థి పిరియా విజయ. 2004లో టీడీపీ తరఫున దక్కత ఏకాంబరి పోటీచేయగా, కాంగ్రెస్ అభ్యర్థి నరేశ్‌కుమార్ అగర్వాల్ చేతిలో పరాజయం పాలయ్యారు. ఐతే ఈ ఎన్నికల్లో గెలిచి ఇచ్ఛాపురం తొలి మహిళా ఎమ్మెల్యేగా రికార్డు సృష్టిస్తానంటున్నారు పిరియా విజయ. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఉన్న పిరియా విజయ.. నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. 2009లో విజయ భర్త సాయిరాజ్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత వైసీపీలో చేరిన పిరియా కుటుంబానికి వైసీపీలో ఎంతో ప్రాధాన్యమిచ్చారు. ఎలాగైనా ఇచ్ఛాపురంలో వైసీపీ జెండా ఎగరేయాలనే లక్ష్యంతో నియోజకవర్గంలోని ఇతర నేతలకు పదవులు కట్టబెట్టింది పార్టీ. దీంతో ఈసారి ఎలాగైనా గెలుస్తామనే నమ్మకం ప్రదర్శిస్తున్నారు పిరియా విజయ. మొత్తానికి రెండు పార్టీలూ హోరాహోరీగా తలపడుతున్నాయి. కంచుకోటను కాపాడుకోవాలని టీడీపీ.. ఈసారి టీడీపీ రికార్డును బ్రేక్ చేయాలని వైసీపీ వ్యూహ ప్రతివ్యూహాలు పన్నుతున్నాయి. అధికార పార్టీలో కొంతవరకు గ్రూపు తగాదాలు తలనొప్పిగా మారాయనే ప్రచారం ఉంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ఏకపక్ష విధానాలపై క్యాడర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. పార్టీ కోసం పదేళ్లుగా పనిచేస్తున్న వారు సైతం ఒక్కొక్కరుగా సైలెంట్ అయిపోతున్నారు. కంచలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లో ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, పలు గ్రామాల సర్పంచ్‌లు పార్టీ ప్రచారానికి దూరంగా ఉంటున్నట్లు చెబుతున్నారు. వీరందరినీ కలుపుకుని వెళితే వైసీపీకి చాన్స్ వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఇదే సమయంలో టీడీపీ సంఘటితంగా పోరాడుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే అశోక్ హ్యాట్రిక్ ఖాయమంటోంది. ఈ పరిస్థితుల్లో మహిళా అభ్యర్థిగా తొలిసారి అసెంబ్లీ బరిలో నిలిచిన పిరియా విజయ ఎలాంటి వ్యూహాలు అనుసరిస్తారనేది ఆసక్తికరంగా మారింది. మొత్తానికి ప్రభుత్వ పథకాలు, గత ఐదేళ్లుగా చేసిన అభివృద్ధిపైనే వైసీపీ ఆశలు పెట్టుకుంది. ఈసారి టీడీపీ కోటను బద్ధలుకొడతానంటోంది. నిజంగా వైసీపీ ఆశలు నెరవేరతాయా? టీడీపీకే జనం జైకొడతారా? అన్నది చూడాల్సి వుంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులు సాధ్యమేనా

హైదరాబాద్: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణలో వెల్లడవుతున్న విషయాలు అంటూ మీడియాలోకి వస్తున్న అంశాలపై విస్తృత ప్రచారం జరుగుతోంది. రాజకీయ హడావుడి చూసి దేశం మొత్తం ఆశ్చర్యపోతోంది. ట్యాపింగ్ అలా జరిగిందా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. కానీ నిరూపించగలరా అన్నది మాత్రం సందేహంగా? మారింది. న్యాయనిపుణులు కూడా ట్యాపింగ్ అంశాన్ని నిరూపించడం అసాధ్యమన్న భావనలో ఉన్నారు. ఎందుకంటే అసలు ఇప్పటి వరకూ ఒక్కటంటే ఒక్క కేసు కూడా టెలిగ్రాఫ్ చట్టం కింద పెట్టలేదు. టెక్నాలజీ కనిపించని ఈ కాలంలో ఇంకా అసాధ్యమన్న అభిప్రాయం ఉంది. ఇప్పుడు ట్యాపింగ్ పేరుతో తెలంగాణలో జరుగుతున్నహడావుడిలోనూ ట్యాపింగ్ కేసు కాదు. బ్లాక్ మెయిల్ చేయడం .. డబ్బులు వసూలు చేయడం వంటివి పెడుతున్నారు. అంటే ట్యాపింగ్ ద్వారా ఫలానా నేరాలు చేశారని అంటున్నారు. అందుకే కేటీఆర్ ఏమీ చేయలేరని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ప్రస్తుతం తెలంగాణ రాజకీయం అంతా ఫోన్ ట్యాపింగ్ చుట్టూనే తిరుగుతోంది. అనేక రకాల ఆరోపణలు తెరపైకి వస్తున్నాయి. అయితే ఈ విషయంలో మాజీ మంత్రి కేటీఆర్ చాలా డేరింగ్ ప్రకటన చేశారు. కేటీఆర్ ధైర్యానికి చాలా కారణాలు ఉన్నాయని అనుకోవచ్చు. అందులో మొదటిది ఫోన్ ట్యాపింగ్ అనే నేరాన్ని ఇప్పటి వరకూ నిరూపించలేదు. నిరూపించే టెక్నాలజీ ఉందా అది మన న్యాయవ్యవస్థను మెప్పిస్తుందా అన్నదానిపై ఎన్నో డౌట్లు ఉన్నాయి. అందుకే టెలిగ్రాఫ్ చట్టం ప్రకారం ఇంత వరకూ ఒక్క కేసు కూడా నమోదు చేయలేకపోయారని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ పోలీసులు టెలిగ్రాఫ్ యాక్ట్ కేసు పెడతామని చెప్పారు కానీ.. ఇంత వరకూ పెట్టారో లేదో స్పష్టత లేదు. ప్రస్తుతం తెలంగాణలో ట్యాపింగ్ ఇష్యూ మీద జరుగుతున్న వ్యవహారం విచారణలు ఏవీ నిజమైన ట్యాపింగ్ కేసు కాదు. ట్యాపింగ్ చేసి ఏం చేశారన్నదానిపైనే విచారణ జరుపుతున్నారు. ఫలానా చోట్ల డబ్బులు పట్టుకున్నామని వారిని బ్లాక్ మెయిల్ చేశామని ఫలానా వారి వ్యక్తిగత విషయాలు తెలుసుకుని ఆస్తులు రాయించుకున్నారన్న కోణంలోనే పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. వీటి ఆరోపణలకు మూలం ట్యాపింగ్. ప్రత్యేకంగా వార్ రూముల్ని పెట్టుకుని ట్యాపింగ్ వ్యవహారాల్ని నడిపించారని పోలీసులకు స్పష్టంగా తెలుసు. కానీ నిరూపించే ఆధారాలు లేవు. సిరిసిల్ల, పాలకుర్తిలో వార్ రూముల్ని పెట్టారని.. అక్కడ ఏ పోలీసు అధికారులు పని చేశారో కూడా తెలుసు. కానీ అక్కడ వారు ట్యాపింగ్ చేశారన్నదానికి మాత్రం ఆధారాలులేవు. ఎస్ఐబీ టీమ్ మొత్తం ట్యాపింగ్ ఆధారాల్ని ధ్వంసం చేశారని పోలీసులు కేసులు పెట్టారు. పోలీసులు హార్డ్ డిస్క్‌ల అవశేషాలను స్వాధీనంచేసుకున్నారు. ప్రణీత్ రావు ఆధారాలన్నింటినీ ధ్వంసం చేశారని హార్డ్ డిస్కుల్ని కట్ చేసి మూసీలో విసిరేశారని .. వాటిని స్వాధీనం చేసుకున్నామని అంటున్నారు. వాటిని ఎలా రీ ట్రీవ్ చేయాలన్నదానిపై పోలీసులు తర్జన భర్జన పడుతున్నారు. నిజానికి అది అసాధ్యమని సాంకేతిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో ట్యాపింగ్ పరికరాలను కూడా కనిపెట్టలేకపోయారు. అప్రూవర్ గా మారేందుకు మాజీ ఐపీఎస్ ప్రభాకర్ రావు సిద్ధమయ్యారని ప్రచారం జరిగింది. కానీ ఆయన అమెరికా నుంచి రాలేదు. ట్యాపింగ్ గురించి ఆధారాలు సేకరించడం దాదాపు అసాధ్యం కాబట్టే ఆయన ధైర్యంగా రాలేదని అమెరికాలోనే ఉన్నారని అంటున్నారు. ట్యాపింగ్ విషయంలో నిందితులు అప్రూవర్లుగా మారి పరికరాలు ఎక్కడున్నది తెప్పించారు.. ఎవరు తెప్పించారు అనే విషయాలు కనిపెట్టి.. ఆ పరికరాలను స్వాధీనం చేసుకోగలిగితే కొంత మేర ట్యాపింగ్ ను నిరూపించడం సాధ్యం అవుతుందన్న వాదన ఉంది. కానీ ఆ ప్రయత్నాలు ఇంత వరకూ ఫలించలేదు. రవిపాల్ అనే సాంకేతిక నిపుణుడు మొత్తం వ్యవహారంలో కీలక పాత్ర పోషించారని అంటున్నారు. ఇంత వరకూ ఆయనను పిలిపించలేకపోయారు. ట్యాపింగ్‌ను నిరూపించలేకపోవచ్చు కానీ.. ట్యాపింగ్ చేసి వారు చేసిన అక్రమాల విషయంలో మాత్రం.. నిరూపించడానికి అనేక ఆధారాలు లభించే అవకాశం ఉంది. అక్రమాస్తుల్ని నెలుగులోకి తెచ్చి.. వాటిని సాక్ష్యాలు చూపించవచ్చు. ఏసీబీ కేసులు.. ఇతర ఏజెన్సీల ద్వారా దర్యాప్తు చేసి నిజాలు నిగ్గు తేల్చవచ్చు. ఇప్పటి వరకూ ఆ కోణంలోనే విచారణ జరుగుతోంది కానీ.. నిజంగా ట్యాపింగ్ వరకూ కేసులు రాలేదు. అయితే నేర పరిశోధనలో ఏదీ అసాధ్యం కాదు. ట్యాపింగ్ కూడా. నిరూపించే మార్గాలను అన్వేషించడమే కీలకం.

## ఫీజుల నియంత్రణ దిశగా అడుగులు

హైదరాబాద్: తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయాలతో పాలనలో దూకుడుగా ముందుకు సాగుతోంది. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే.. గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోంది. అలానే తమ పాలనలో ప్రజా సంక్షేమ నిర్ణాయలు తీసుకుంటుంది. ఈ క్రమంలో ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తోన్న కార్పొరేట్ విద్యా సంస్థలకు కళ్లెం వేయడాని రెడీ అయ్యింది రేవంత్ సర్కార్. ఫీజుల నియంత్రకు కొత్త చట్టం తీసుకురాబోతుంది. ఆ వివరాలు..రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై కొరడా ఝుళిపించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ రెడీ అయ్యింది. కార్పొరేట్ కాలేజీల్లో పెరుగుతున్న ఫీజులపై తల్లిదండ్రుల నుంచి ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తడంతో.. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది కాంగ్రెస్ సర్కార్. దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. ఫీజుల పేరుతో విద్యార్థులను వేధింపులకు గురి చేయడంతో గతంలో.. పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న సంగతి తెలిసిందే.అయితే.. ఫీజుల అంశంపై గతంలో పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందినా.. బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదని.. సరైన చర్యలు తీసుకోలేదనే ఆరోపణలున్నాయి. దాంతో తల్లిదండ్రుల ఆశలన్ని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మీదనే ఉన్నాయి. వారి విన్నపం మేరకు కాంగ్రెస్ సర్కార్ ఫీజుల దోపిడికి పాల్పడుతున్న కార్పొరేట్ విద్యాలయాలపై దృష్టి సారించింది.

అనుమతులు లేకుండా కొనసాగుతోన్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు చేపట్టడమే కాకుండా.. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం కూడా తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం అయితే.. ప్రస్తుతం లోక్ సభ ఎన్నికల కోడ్ నడుస్తుండటంతో ఇప్పుడు నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదు. దాంతో ఎన్నికలు ముగిసిన వెంటనే అసెంబ్లీ సమావేశమై ఫీజుల నియంత్రణపై ప్రత్యేక చట్టం తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ సర్కార్ కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు విధివిధానాలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అయితే దీనిపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు పూర్తయి చట్టం చేసి.. అది అమల్లోకి వచ్చే సరికి అడ్మీషన్లు పూర్తయిపోయి తరగతులు కూడా ప్రారభమవుతాయంటూ వాపోతున్నారు.

# కేసీఆర్ కర్తవ్యం గెలవడం కాదు, మిగలడం...!



మహాశక్తిని, రాష్ట్రస్థాయి, స్థానిక రాజకీయాల కూటమితో ఎదుర్కొనడానికి ప్రయత్నించడం చూస్తున్నాము. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను ప్రదర్శించారు. ప్రత్యామ్నాయంగా ఎంచుకున్నది జాతీయపార్టీయే అయినా, ఎన్నికలు జాతీయ అంశాల ప్రాతిపదికన జరగలేదు. మరి రాష్ట్ర అంశాల ప్రాతిపదిక మీదనే లోక్‌సభ ఎన్నికల పోరాటం సాగేటట్టు కాంగ్రెస్ చేయగలదా? జాతీయ ప్రభావానికి తెలంగాణలో అడ్డుగోడ వేయగలదా? 'పది, మేం గెలిచి తీరతాం' అన్నారు, ఒక కాంగ్రెస్ పెద్ద నాయకుడు. ఆయన మాజీ ఎంపీ, రాహుల్ గాంధీకి దగ్గర కూడా. 'బీజేపీ అంచనాలు ఆరు నుంచి మొదలై పది దాకా పెరుగుతున్నాయి, మీరు పదెట్లా గెలుస్తారు?' అని అడిగాను. 'అసెంబ్లీ లెక్కల ప్రకారం గెలవాలి. బీఆర్ఎస్ పడిపోతున్న తీరును బట్టి చూస్తే కూడా గెలవాలి'%--% అని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలోని విజయోత్సాహంతో కాంగ్రెస్ వాళ్లు ధీమాగా ఉన్నారు కానీ, క్షేత్రస్థాయి పరిస్థితులను నిర్దిష్టంగా చర్చిస్తే, మోదీ ప్రభావం ఎంత ఉన్నదో వాళ్లకు కూడా లెక్క తెలియడం లేదు. చిన్నపట్టణాలలో, జిల్లా కేంద్రాలలో యువకులు, ముఖ్యంగా వెనుకబడిన తరగతుల యువకులు పెద్ద ఎత్తున మోదీకరణ చెందారని అందరూ గుర్తిస్తున్నారు కానీ, అందుకు తమ వద్ద ఉన్న విరుగుడేమిటో వాళ్లు చెప్పడం లేదు, బహుశా వాళ్ల దగ్గర ఏమీ లేదేమో కూడా! డిసెంబర్ విజయం ఇంకా అదేరూపంలో భద్రంగా ఉన్నదని, కొత్తగా జరిగిన చేరికలతో అది మరింత జనబలంగా మారిందని అనుకుంటున్నారు. బాగా ఖర్చు పెట్టగలిగిన ఆసాములను రంగంలోకి దింపితే, ఆ ధనశక్తి కూడా తోడై పది విజయాలు ఖాయమని రాష్ట్ర కాంగ్రెస్ లెక్కలు వేసుకుంటోంది. ఉపన్యాసాలు ఇచ్చి పోవడం తప్ప అధిష్ఠానం చేయగలిగే సాయం ఏమీ లేదు. చిన్నదో పెద్దదో ఒక 'హవా' సృష్టించే ఉద్దేశమూ సామర్థ్యమూ కూడా రాహుల్ బృందంలో కనిపించడం లేదు. చూడాలి, తుక్కుగూడ జనజాతరలో ఒక మందపవనమో మలయమారుతమో చెలరేగుతుందేమో? బీఆర్ఎస్ పతనం రేవంత్‌కు కూడా ఆశ్చర్యం కలిగిస్తోందట. 'వాళ్ల పతనవేగాన్ని చూసి ఆయన చాలా డిజప్పాయింట్ అవుతున్నారు' అన్నారు ఆ కాంగ్రెస్ నాయకుడు. ఎన్నికలలో ఓటమి పొందిన బీఆర్ఎస్‌ను ఇప్పట్లో మరి లేవకుండా చేయాలని కాంగ్రెస్ అనుకోవడంలో తప్పులేదు. అందుకు పరిపాలనాపరంగాను, రాజకీయంగానూ ప్రక్రియలను ప్రారంభించినప్పుడు, వాటి పర్యవసానాల వేగం వారి నియంత్రణలో ఉండకపోవచ్చు. కేసీఆర్ పడిపోతూ, తనను తాను కాంగ్రెస్‌కు దిగువన, బీజేపీకి ఎగువన నిలబడేట్టు, నిగ్రహించుకోవడం సాధ్యమయ్యేపని కాదు. పైగా, ఏదో ఒకటి చేసి, పాతాళంలోకి జారిపోకుండా నిలదొక్కుకోవాలన్న ప్రయత్నమే లేనప్పుడు, ఆ పతనగతిని ఆపలేము. తాను సమకూర్చుకున్న బలగం అంతా వదిలిపెట్టి వెడుతుంటే, అలనాడు భారతంలో స్వర్గారోహణ పర్వంలో ధర్మరాజుకు కలిగినంత నిర్వేదం కేసీఆర్‌కు కలగడంలో ఆశ్చర్యం లేదు. కానీ, నువ్విప్పుడు మూటాముల్లె సర్దుకుని వెళ్లిపోవడం లేదు కదా? రణరంగం మధ్యలో వైరాగ్యం వల్ల ఏమిటి ఉపయోగం? ఇప్పుడు పూనుకుని ప్రజలను పలకరించే పని బాగానే ఉంది కానీ, మిగిలిన కార్యకర్తలకు మనోబలాన్ని ఇచ్చే పనిచేయాలి కదా, ముందు? డబ్బుల్లేవని, సొంతఖర్చు పెట్టుకోవాలని, పోటీచేయడానికి ముందుకువచ్చే అభ్యర్థులను విదిలిస్తే, అది శల్యసారథ్యమే అవుతుంది. ఎంతెంత డబ్బు ఎవరెవరు ఇచ్చారో మొన్ననే కదా ఎలక్షన్ కమిషన్ బయటపెట్టింది? గెలిచే నమ్మకం లేనప్పుడు ఖర్చు పెట్టుకోవడం ఎందుకని కేసీఆర్ ఆలోచన కావచ్చు. గెలవడానికి కాదు, రెండో స్థానంలో నిలబడడానికే బీఆర్ఎస్ పోరాడాలి. ముగ్గురు ఆటగాళ్లున్న ఈ క్రీడలో కాంస్యపతకం లేదు. పది గెలిచితీరతామని చెబుతున్న కాంగ్రెస్ నేత కూడా రెండోస్థానంలో బీజేపీయే వస్తుందని బెంగపడుతున్నారు. తెలంగాణ రాజకీయరంగం మీద కాంగ్రెస్, బీజేపీ స్థిరపడితే, బీఆర్ఎస్ తెరమరుగు కావడమే జరుగుతుంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో 8 చోట్ల గెలిచిన బీజేపీ మరో 18 స్థానాలలో మాత్రమే రెండో స్థానంలో ఉండింది. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి 103 స్థానాలలో గెలిచి, 99 చోట్ల రెండోస్థానంలో ఉన్నాయి. మొత్తంగా 14 స్థానాలలో మూడోస్థానం లేదా ఆ దిగువన ఉండిపోయిన కాంగ్రెస్, కనీసం తొమ్మిది స్థానాలలో బీఆర్ఎస్, బీజేపీల తరువాతి స్థానాల్లో ఉండింది. అధికారం దక్కలేదనేది వేరే సంగతి కానీ, బీఆర్ఎస్ గౌరవనీయమైన స్థాయిలోనే జన బలాన్ని నమోదుచేసుకున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లే తెలంగాణలోని ప్రధాన ప్రత్యర్థి పక్షాలని తాజా అసెంబ్లీ ఎన్నికలు చాటాయి. లోకసభ ఎన్నికలతో ఈ స్థితి నుంచి పూర్తిగా తారుమారు కానున్నదా? 2018 అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ 7.1 శాతం ఓట్లను, ఒక ఎమ్మెల్యేను గెలుచుకోగలిగింది. 2019 పార్లమెంటు ఎన్నికలలో తన ఓటింగ్ శాతాన్ని అదనంగా 12 శాతం, అంటే 19.45 శాతం ఓట్లకు పెంచుకోగలిగింది. బీజేపీ అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ 2023కు వచ్చేసరికి దాదాపుగా రెట్టింపు (13.9) అయింది. అదే లెక్కను వర్తింపజేస్తే, 2024 పార్లమెంటు ఎన్నికలలో ఆ పార్టీ ఓటింగ్ శాతం కూడా రెట్టింపై 24 శాతానికి చేరాలి. అదనపు హంగులు కూడా చేరినందున, ఇంకా పెరిగినా పెరగవచ్చు. కాంగ్రెస్ కోల్పోయే ఓట్లు బీజేపీ ఖాతాలోకి వెడతాయి. కాంగ్రెస్ గెలిచే చోట్ల బీజేపీయే రన్నర్ అప్‌గా ఉంటుంది. మరి బీఆర్ఎస్ ఎక్కడ? బీఆర్ఎస్ జోరు బాగా ఉన్న 2018-2019 కాలంలోనే, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల మధ్య ఆ పార్టీ ఓట్లు సుమారు ఆరుశాతం తగ్గి, బీజేపీ ఎదుగుదలకు దోహదం చేశాయి. 2023లో బీఆర్ఎస్ సాధించిన 37.5 శాతం ఓట్లలో ఎన్ని బీజేపీకి వెళతాయి? బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు తరలివెళ్లే ఓట్లు అతి తక్కువ ఉంటాయని, ఆ రెండు పార్టీల మధ్య నడుస్తున్న యుద్ధాన్ని చూస్తే అర్థమవుతుంది. పుట్టి మునిగిపోతున్న పార్టీకి మొన్న పడ్డ ఓట్లలో అత్యధికం బీజేపీకి పడితే, ఆ వలస ఓటింగ్ శాతాన్ని, ఫలితాలను కూడా గణనీయంగా ప్రభావితం చేయవచ్చు. కేంద్రప్రభుత్వపు కోరలు కలిగిన బలమైన ప్రతిపక్షం అధికార పార్టీని ఎంతో కాలం ఉండనివ్వదు. బీఆర్ఎస్ అవశేషాన్ని అసలే మిగలనివ్వదు. కాసేపు బీజేపీని, మరి కాసేపు కాంగ్రెస్‌ను బలపడేట్టు చేసి కేసీఆర్ ఆడిన ఆట, చివరకు ఆయనకే ముప్పుతెచ్చింది. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ కలిసి ఉమ్మడిగా బీఆర్ఎస్ మీద జరుపుతున్న రాజకీయయుద్ధం కాంగ్రెస్‌కే ప్రమాదం తెస్తుంది. కాంగ్రెస్ కోరుకున్నట్టే, బీఆర్ఎస్ కూడా వ్యవహరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం మీదనే కత్తులు నూరడం వల్ల తన చాప కిందికి నీరు తానే తెచ్చుకుంటున్నది. కాంగ్రెస్ మీద తాను పెంచే వ్యతిరేకత ఫలితాలు కూడా బీజేపీకే వెడతాయని బీఆర్ఎస్ గుర్తించాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర అజెండానే పార్లమెంటు ఎన్నికలకు విస్తరించాలనుకోవడం బాగానే ఉన్నది కానీ, ప్రచారపర్వం ఉధృతమై జాతీయఅంశాలు వేదికమీదకు వచ్చేసరికి, బీఆర్ఎస్ నిరాయుధంగా మిగలవలసివస్తుంది.

బీజేపీ అనుబంధ సంస్థ అని భావించే ఉపాధ్యాయసంఘంలో పనిచేసే ఒక మిత్రుడు ఈ మధ్య తారసపడ్డాడు. 'కేసీయార్‌ను దించవలసి ఉండె కాబట్టి, మా టీచర్లందరూ మొన్న కాంగ్రెస్‌కు ఓటేసిన్రు, ఆ పని అయిపోయింది, ఇప్పుడు అందరూ మోదీనే' అన్నాడు. 'పదీ, పన్నెండు, అంతకు తగ్గవు, చూస్కోండి' అని నమ్మకంగా చెప్పాడు. ఆ సంఘానికి పెద్ద సంఖ్యలో సభ్యత్వాలేమీ లేవు. ఉపాధ్యాయసంఘాల ?సభ్యులు ఆ సంఘ రాజకీయ అనుబంధాన్ని బట్టి ఓట్లు వేయరని, టీచర్ల లెక్కలు వేరే ఉంటాయని అందరికీ తెలుసు. సంఘాలతో సంబంధం లేకుండా, మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో టీచర్లు అత్యధికసంఖ్యలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేశారు. తమ పనిపరిస్థితులతో, జీతభత్యాలతో నిమిత్తం లేని లోక్‌సభ ఎన్నికలలో వారి ఎంపికలు ఎట్లా ఉంటాయన్నది ప్రశ్న. మా మిత్రుడి ఉపాధ్యాయపరిషత్తు సభ్యులే కాదు, తక్కిన అన్ని సంఘాల సభ్యులూ, చివరకు వామపక్ష ఉపాధ్యాయ సంఘాల సభ్యులు కూడా మోదీ ప్రభావంలో ఉన్నారేమో తెలియదు. లేకపోతే, పదీ, పన్నెండూ లెక్క ఎట్లా కుదురుతుంది? తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గారన్న దాన్ని తాను కాదనడంలేదని, కానీ, పార్లమెంటు ఎన్నికల విషయానికి వస్తే దేశమంతా మోదీకి అనుకూలంగా ఒకే అభిప్రాయంతో ఉన్నదని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ మధ్య ఒక ఇంగ్లీషు పత్రికతో అన్నారు. జాతీయవాదం ఒక మతంతోను, ఒక నాయకుడితోనూ ముడిపడితే, ఇటువంటి రాజకీయ ప్రభావాలు సహజమే. దేశవ్యాప్త ప్రభావానికి ఎదురుగా మరొక సమస్థాయి జాతీయ ప్రభావాన్ని నిర్మించగలిగే శక్తి ప్రతిపక్ష కూటమికి లేదు. ఇప్పుడు జరుగుతున్న సాధారణ ఎన్నికలలో, ఒక దేశవ్యాప్త రాజకీయ

## రైతులకు పరిహారం ఇవ్వడంలో రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం – హైకోర్టు సంచలన తీర్పు




**వరంగల్ :** భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించడవే కాకుండా... కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోని వరంగల్ ఆర్డీవో అధికారులకు తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. వరంగల్ ఆర్డీవో కార్యాలయం జప్తునకు హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం సంచలనం రేపుతోంది. ఓ భూమి విషయంలో రైతులు పరిహారం ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహిరంచడంతో కోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేట సమీపంలో టెక్స్ టైల్స్ పార్క్ కోసం రైతులు తమ భూములనిచ్చారు. అయితే భూమిని ఇచ్చిన రైతులకు ఇంత వరకు పరిహారం అందలేదు. అధికారులను అడిగినప్పటికీ ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో బాధిత రైతు సముద్రాల స్వామి, అతని కూతురు వెన్నెల హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం.. భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. అయితే కోర్టు ఆదేశాలను కూడా రెవెన్యూ అధికారులు పెడచెవిన పెట్టారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కోర్టు.. ఆర్డీవో కార్యాలయం జప్తునకు ఆదేశించింది. వెంటనే న్యాయవాదలు ఆస్తులు జప్తు చేసేందుకు ఆర్డోవో కార్యాలయానికి వచ్చారు. విషయం తెలిసిన రెవెన్యూ అధికారులు ఆస్తుల జప్తుపై అడ్వకేట్‌లతో సంప్రదింపులు జరుపుతున్నారు. కాగా.. గత నెలలో మంచిర్యాల జిల్లా కోర్టు కూడా ఇలాంటి తీర్పునే వెలువడించింది. 40 ఏళ్లుగా ఓ మహిళ న్యాయపోరాటం చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో మంచిర్యాల ఆర్డీవో కార్యాలయాన్ని జప్తు చేయాలంటూ జిల్లా కోర్టు తీర్పునిచ్చింది.

## కాసుల పంట ఆయిల్‌పామ్‌లో అంతరపంటగా మొక్కజొన్న.....!



**కాటారం :** ఆయిల్‌పామ్ సాగుకు ఆదరణ పెరుగుతోంది. విదేశాల్లో మాత్రమే పండే ఈ పంటకు మన రైతులు కూడా ఇక్కడ ప్రాధాన్యమిస్తున్నారు. పనిలో పని ఇందులోనే అంతర పంటలు వేసుకొని ఆదాయం గడిస్తున్నారు. ఆకుకూరలు, కూరగాయలు, కర్బూజా, మిర్చి, అరటి, వేరుశనగ, బొప్పాయి, మొక్కజొన్న, పత్తి వంటి పంటలు సాగుచేస్తూ ప్రయోజనం పొందుతున్నారు. ఆయిల్‌పామ్‌కు ప్రభుత్వం రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తోంది. అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్న పామోలిన్‌ను స్థానికంగానే ఉత్పత్తి చేయాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పంతో జిల్లాలో ఆయిల్‌పామ్ పంట సాగు చేస్తున్నారు. నాలుగేళ్ల తర్వాతే ఇది చేతికి రానుండగా ఈలోగా రైతులు అంతర పంటలు సైతం వేసుకుంటున్నారు. భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాల్లో ఆయిల్‌పామ్ సాగవుతోంది. మూడేళ్లగా సుమారు 1,200 మంది రైతులు 3,200 ఎకరాల్లో పండిస్తున్నారు. భూపాలపల్లి డివిజన్‌లో ఆయిల్‌పామ్ భారీ ఎత్తున సాగవుతోంది. కాటారం సబ్‌డివిజన్‌లో మూడేళ్లుగా సుమారు 600 ఎకరాల్లో సాగులో ఉంది. కాటారం, మహదేపూర్, మల్హార్, మహాముత్తారం, పలిమెల మండలాల్లో సాగునీటి సౌకర్యం భూముల్లో ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. కొన్నిచోట్ల మూడేళ్ల క్రితం సాగు చేయగా మరికొన్ని చోట్ల గతేడాది చేపట్టారు. డ్రిప్ సిస్టంతో మొక్కలకు సాగు నీరు అందిస్తూ పలువురు రైతులు మంచి యాజమాన్య పద్ధతులు పాటిస్తున్నారు. దీంతో చెట్లు ఏపుగా ఎదుగుతున్నాయి. ఒకట్రెండు చోట్లా ఆయిల్‌పామ్ చెట్లు గెలలు వేయగా అధికారుల సూచనల మేరకు రైతులు మొదటి మూడేళ్లు వాటిని తీసేసి నాలుగో ఏట నుంచి ఉత్పత్తి కోసం ఎదురుచూస్తున్నారు. ఆయిల్‌పామ్ మొక్కలు నాటిన అనంతరం చెట్లు గా మారి కాపు వచ్చే వరకు నాలుగేళ్లు పడుతుంది. నాలుగేళ్లపాటు ఆయిల్‌పావ్‌లో అంతర పంటలు సాగుచేసుకోవచ్చు. ఈ క్రమంలో ఉద్యాన శాఖ అధి కారుల సూచనలతో పలువురు రైతులు వివిధ రకాల అంతర పంటల సాగు మొదలెట్టారు. కొంతమంది కూరగాయలు, ఆకుకూరలు, కర్బూజా, కీర దోస సాగుచేస్తుండగా, మరికొందరు అరటి, బొప్పాయి, వేరుశనగ, మిర్చి, మొక్కజొన్న, పత్తి తదితర వాణిజ్య, వ్యాపార పంటలు సాగు చేస్తున్నారు.

# కచ్చతీవుపై నాటి చర్చల్లో డీఎంకే కూడా భాగమే

**తిరువనంతపురం :** కచ్చతీవు దీవిని శ్రీలంకకు అప్పగించేలా అయిదు దశాబ్దాల కిందట అప్పటి భారత ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడంలో డీఎంకే పార్టీ పాత్ర కూడా ఉందని విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ ఆరోపించారు.శ్రీలంకతో నాడు కేంద్ర సర్కారు జరిపిన చర్చల్లో ఆ పార్టీ భాగస్వామ్య పక్షంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో గురువారం ఆయన విలేకర్లతో పలు అంశాలపై మాట్లాడారు. కచ్చతీవుకు సంబంధించి ప్రస్తుతం తమిళనాడులో రాజకీయ దుమారం చెలరేగుతుండటంపై స్పందిస్తూ.. 1973 నుంచి కేంద్ర ప్రభుత్వం తమిళనాడు సర్కారుతో చర్చలు జరిపిందని తెలిపారు. అప్పటి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కరుణానిధితోనూ వ్యక్తిగతంగా మాట్లాడిందని చెప్పారు. కచ్చతీవును శ్రీలంకకు అప్పగించడాన్ని తాము బహిరంగంగా సమర్థించలేమని, అయితే అంతర్గతంగా మాత్రం ఆ విషయంలో కేంద్రానికి మద్దతిస్తామని డీఎంకే అప్పట్లో తెలిపినట్లు జైశంకర్ ఆరోపించారు. అలాంటి పార్టీ ప్రస్తుతం తమిళ జాలర్ల హక్కుల పరిరక్షణ గురించి మాట్లాడుతుండటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మరోవైపు- చైనా, పాకిస్థాన్ మినహా ఇతర పొరుగు దేశాలన్నింటితోనూ భారత్ సంబంధాలు గత ప్రభుత్వాల హయాంతో పోలిస్తే ప్రస్తుతం గణనీయంగా మెరుగయ్యాయని జైశంకర్ అన్నారు. భాజపా పాలనలో చైనాకు భారత్ భూభాగాలను కోల్పోయిందన్న ఆరోపణలపై స్పందిస్తూ.. 1962లో మన దేశం 38 వేల కిలోమీటర్ల భూమిని కోల్పోయిందని చెప్పారు. 2000 సంవత్సరం తర్వాత భూభాగాన్ని కోల్పోయామని చెప్పడంలో మాత్రం వాస్తవం లేదని వ్యాఖ్యానించారు.



# పరిశుభ్రమైన అహారంతో సంపూర్ణ అరోగ్యం పొందవచ్చు

## -నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

ప్రజలు పరిశుభ్రమైన అహారం భుజిస్తే సంపూర్ణ అరోగ్యం పొందవచ్చు... ప్రజలు మెరుగైన ఆరోగ్యంతో జీవించాలనేది ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం. 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2024 యొక్క థీమ్ 'నా ఆరోగ్యం, నా హక్కు' నినాదంతో 75వ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. అయితే... ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకోవడానికి ఓ ప్రత్యేకత ఉంది. 1948లో ఇదేరోజున ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో 'ప్రపంచ ఆరోగ్యసంస్థ (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్)' ఏర్పాటైంది. దీని వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 1950 నుంచి ఏప్రిల్ 7న 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' నిర్వహిస్తున్నారు. మరో విశేషమేమిటంటే 2018 నాటికి 'వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్' ఏర్పాటై 70 వసంతాలు పూర్తయింది. 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం-2018' సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రత్యేక స్టాంపులను విడుదల చేసింది.

ప్రజలు వివిధ రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షిత మంచినీటి సరఫరా, అత్యవసర సమయాల్లో ఆరోగ్యకరమైన అంశాలపై సమన్వయం, వాతావరణంలో వచ్చే మార్పులను అధిగమించాలని 'ప్రపంచ ఆరోగ్యసంస్థ' పిలుపునిస్తుంది. ప్రతి సంవత్సరం ఈ సంస్థ అనారోగ్యానికి దారితీసే ప్రధాన అంశం మీద పరిశోధించి ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 7న వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

ఆరోగ్యంగా జీవించేందుకు పది సూత్రాలు:

1. హైడ్రేటెడ్ గా ఉండండి తగినంత మొత్తంలో నీరు త్రాగడం వల్ల శరీర పనితీరును నిర్వహించడానికి సహాయపడుతుంది, జీర్ణక్రియకు సహాయపడుతుంది, చర్మ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది, శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది మరియు కణాలకు పోషకాలు మరియు ఆక్సిజన్ను రవాణా చేయడంలో సహాయపడుతుంది. ఈ చిట్కాను అనుసరించడానికి ఉత్తమ మార్గం ఏమిటంటే, రోజంతా పునర్వినియోగ నీటి బాటిల్ మరియు సిప్ నీటిని తీసుకెళ్లడం.
2. సమతుల్య భోజనం తినండి పండ్లు, కూరగాయలు, లీన్ ప్రొటీన్లు, తృణధాన్యాలు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా ఉన్న సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల సరైన శారీరక పనితీరుకు అవసరమైన పోషకాలు, విటమిన్లు మరియు ఖనిజాలు లభిస్తాయి. మీ ఆహారంలో రకరకాల రంగుల ఆహారాలను చేర్చుకోండి.
3. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి రెగ్యులర్ శారీరక శ్రమ కండరాలు మరియు ఎముకలను బలోపేతం చేయడానికి, హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, మానసిక స్థితిని పెంచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి మరియు ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి సహాయపడుతుంది. వారానికి కనీసం 150 నిమిషాల మితమైన-తీవ్రత వ్యాయామం లేదా 75 నిమిషాల తీవ్రమైన-తీవ్రత వ్యాయామం కోసం లక్ష్యంగా పెట్టుకోండి.
4. నిద్రకు ప్రాధాన్యత ఇవ్వండి అభిజ్ఞా పనితీరు, రోగనిరోధక పనితీరు, మానసిక స్థితి నియంత్రణ మరియు శారీరక పునరుద్ధరణకు మద్దతునిస్తుంది కాబట్టి మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం తగినంత నాణ్యమైన నిద్రను పొందడం చాలా అవసరం. విశ్రాంతి తీసుకునే నిద్రవేళ దినచర్యను సృష్టించండి మరియు ప్రతి రాత్రికి 7-9 గంటలు నిద్రపోవాలని లక్ష్యంగా పెట్టుకోండి.
5. ఒత్తిడిని నిర్వహించండి దీర్ఘకాలిక ఒత్తిడి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది, గుండె జబ్బులు, ఊబకాయం మరియు నిరాశ వంటి వివిధ ఆరోగ్య పరిస్థితుల ప్రమాదాన్ని పెంచుతుంది. మైండ్‌ఫుల్నెస్ ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు, యోగా మరియు ప్రకృతిలో సమయం గడపడం వంటి అభ్యాసాలు ఒత్తిడిని సమర్థవంతంగా నిర్వహించడంలో సహాయపడతాయి.
6. మద్యం వినియోగాన్ని పరిమితం చేయండి అధిక ఆల్కహాల్ తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బతినడం, కొన్ని క్యాన్సర్లు వచ్చే ప్రమాదం మరియు మానసిక ఆరోగ్య సమస్యలతో సహా ఆరోగ్యంపై హానికరమైన ప్రభావాలు ఉంటాయి. నియంత్రణ కీలకం మరియు సిఫార్సు చేయబడిన పరిమితి మహిళలకు రోజుకు ఒక పానీయం మరియు పురుషులకు రోజుకు రెండు పానీయాల వరకు ఉంటుంది.
7. ధూమపానం మానేయండి ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు మరియు శ్వాసకోశ సమస్యల వంటి వివిధ ఆరోగ్య పరిస్థితుల ప్రమాదాన్ని పెంచే ప్రపంచవ్యాప్తంగా నివారించదగిన మరణాలకు ధూమపానం ప్రధాన కారణాలలో ఒకటి. ధూమపానం మానేయడం వల్ల ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది మరియు ఈ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.
8. మంచి పరిశుభ్రత పాటించండి క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం, పళ్ళు తోముకోవడం మరియు ఫ్లాసింగ్ చేయడం మరియు ప్రతిరోజూ స్నానం చేయడం వంటి మంచి పరిశుభ్రత అలవాట్లను ఆచరించడం వల్ల క్రిములు వ్యాప్తి చెందకుండా నిరోధించడంలో సహాయపడుతుంది మరియు ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.
9. సామాజిక సంబంధాలను నిర్వహించండి మానసిక మరియు భావోద్వేగ శ్రేయస్సు కోసం సామాజిక సంబంధాలు అవసరం, మద్దతు అందించడం, ఒంటరితనం మరియు ఒంటరితనం యొక్క భావాలను తగ్గించడం మరియు మొత్తం జీవన నాణ్యతను మెరుగుపరచడం.
10. రెగ్యులర్ హెల్త్ చెకప్లను షెడ్యూల్ చేయండి ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించడం మరియు నివారించడం కోసం రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు మరియు స్క్రీనింగ్లు చాలా ముఖ్యమైనవి. వీటిలో రక్తపోటు, కొలెస్ట్రాల్, మధుమేహం, వివిధ క్యాన్సర్ల కోసం స్క్రీనింగ్లు, అలాగే టీకాలు, దంత తనిఖీలు ఉండవచ్చు.

# రాహుల్ గాంధీపై ట్రోలింగ్..!



న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్ర నేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ వెల్లువెత్తుతోంది. పార్లమెంట్ హౌస్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలో తీసిన ఓ ఫోటోకు రాహుల్ గాంధీ ఇచ్చిన పోజు, వేషధారణపై నెటిజన్ల నుంచి ట్రోలింగ్ వ్యక్తమవుతోంది. కొత్తగా రాజ్యసభ ఎంపీగా ఎన్నికైన సోనియా గాంధీతో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ దిగిన ఫొటోను ఉప రాష్ట్రపతి అధికారిక 'ఎక్స్' (ట్విటర్) ఖాతాలో షేర్ చేశారు. ఈ ఫొటోలో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, రాజ్యసభలో సభా నాయకుడు పీయూష్ గోయల్‌తోపాటు సోనియాగాంధీ కుటుంబ సభ్యులుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఆమె భర్త రాబర్ట్ వాద్రా కూడా ఉన్నారు. సోనియా గాంధీ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పార్లమెంట్ హౌస్‌లో తీసిన ఈ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేసిన కొద్దిసేపటికే నెటిజన్లు రాహుల్ గాంధీని ట్రోల్ చేయడం మొదలు పెట్టారు. అధికారిక ఫొటోకు ఆయన ఇచ్చిన పోజు నిర్లక్ష్యంగా ఉందని, వేషధారణ హుందాగా లేదని చాలా మంది విమర్శిస్తున్నారు. అయితే కొంత మంది రాహుల్ గాంధీకి కూడా మద్దతుగా నిలుస్తున్నారు. ఉప రాష్ట్రపతి ట్విటర్ హ్యాండిల్ హ్యాండ్లర్ కావాలనే ఇలాంటి ఫొటోను ఎంచుకుని పోస్ట్ చేశారని కొంతమంది ఆరోపిస్తున్నారు.

# నాకే ఎందుకిలా జరుగుతోంది.. ఏడ్చేసిన పప్పూ యాదవ్



పాట్నా: మాజీ ఎంపీ రాజేష్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్, కాంగ్రెస్‌లో కొనసాగుతున్నప్పటికీ బీహార్‌లోని పూర్నియా స్థానం నుండి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వేదికపై ఆయన తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు. తనకు పదేపదే టికెట్ ఎందుకు దక్కడం లేదంటూ బోరున ఏడ్చేశారు.వేదికపై ఏడుస్తూనే ఆర్జేడీ అధినేత లాలూ యాదవ్, తేజస్వి యాదవ్‌లపై పప్పూ యాదవ్ విరుచుకుపడ్డారు. పూర్నియాకు ప్రాతినిధ్యం వహించాలనే తన కోరికను వ్యక్తం చేసినప్పటికీ ఆర్జేడీ తమ అభ్యర్థిని బరిలో నిలిపిందన్నారు. తనలో ఏం లోపముందని పూర్ణియాను విడిచిపెట్టి మరో స్థానానికి వెళ్లమంటున్నారని ప్రశ్నించారు. 'నాలో ఏమి లోటు ఉంది? మధేపురా లేదా సుపాల్‌కి వెళ్లమని నాకు మళ్లీ మళ్లీ ఎందుకు చెబుతున్నారు? కాంగ్రెస్‌లో నా పార్టీ విలీనానికి ముందు కూడా లాలూ యాదవ్‌ను కలిశాను. పూర్ణియాను వదిలి ఎక్కడికీ వెళ్లలేనని చెప్పాను' అని యాదవ్ కన్నీళ్లతో చెప్పారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వీ యాదవ్‌తో పాటు తనపై నామినేషన్ వేస్తున్న తన ప్రత్యర్థి భీమా భారతిపై కూడా పప్పు యాదవ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పూర్నియాకు ప్రాతినిధ్యం వహించాలనే తన కోరికను వ్యక్తం చేసినప్పటికీ ఆర్జేడీ తమ అభ్యర్థిని బరిలో నిలిపిందన్నారు. తనలో ఏం లోపముందని పూర్ణియాను విడిచిపెట్టి మరో స్థానానికి వెళ్లమంటున్నారని ప్రశ్నించారు. 'నాలో ఏమి లోటు ఉంది? మధేపురా లేదా సుపాల్‌కి వెళ్లమని నాకు మళ్లీ మళ్లీ ఎందుకు చెబుతున్నారు? కాంగ్రెస్‌లో నా పార్టీ విలీనానికి ముందు కూడా లాలూ యాదవ్‌ను కలిశాను.

# ఇజ్రాయెల్ నెతన్యాహును హెచ్చరించిన బైడెన్

**వాషింగ్టన్ :** గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. గాజాలో సాధారణ పౌరులే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం బాంబుల వర్షం కురిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహుకు అమెరికా అధ్యక్షుడు జో? బైడెన్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని హెచ్చరించారు. కాగా, గాజాపై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో జో బైడెన్ తాజాగా స్పందించారు. ఈ సందర్భంగా బైడెన్.. ఇజ్రాయెల్‌పై అమెరికా విధానం గాజాలోని పౌరుల రక్షణపై ఆధారపడి ఉంటుంది. సాధారణ పౌరులే లక్ష్యంగా జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాము. గాజాలో వెంటనే కాల్పుల విరమణను పాటించాలి. లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బైడెన్.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు వార్నింగ్ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. స్వచ్ఛంద సంస్థ 'వరల్డ్ సెంట్రల్ కిచెన్'కు చెందిన ఏడుగురు సహాయకులను తాజాగా ఇజ్రాయెల్ చంపివేయడంపై అమెరికా సీరియస్ అయ్యింది. ఈ క్రమంలో యుద్ధం అన్నాక ఇటువంటివి సహజమేనని నెతన్యాహూ కామెంట్స్ చేయడంపై అమెరికా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉద్దేశపూర్వకంగానే ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) తమ వాహనం మీద దాడిచేశాయని ఈ చారిటీ సంస్థ అధినేత ఆరోపిస్తున్నారు. ఆ వాహనం ఒక సహాయక సంస్థదని తెలియచెప్పే గుర్తులు దాని మీద స్పష్టంగా ఉన్నాయి.



పైగా ఐడీఎఫ్‌తో సమన్వయం చేసుకుంటూ ఘర్షణలేని ప్రాంతం గుండా అది ప్రయాణిస్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. మూడుసార్లు కాల్పులు జరపడం, కొందరు చనిపోగా, పారిపోతున్న మిగతా సహాయకసిబ్బందిని కూడా వదిలిపెట్టకుండా హతమార్చడం త్రీవ పరిణామంగా మారింది.

# కేజ్రీవాల్ పేరు చెప్పాకే మాగుంటకు బెయిల్



**న్యూఢిల్లీ :** లిక్కర్ స్కాం కేసులో కుట్ర చేసి సీఎం కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారని అన్నారు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్. ఇదే సమయంలో లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్ పేరు చెప్పిన తర్వాతే మాగుంట రాఘవకు బెయిల్ ఇచ్చారని గుర్తు చేశారు. కాగా, సంజయ్ సింగ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ..'లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఎలాంటి మనీ ట్రయల్ ఆధారాలు లేవు.

ఈ కేసులో కేజ్రీవాల్ అరెస్ట్‌కు కుట్రలు చేశారు. మాగుంట శ్రీనివాస్ రెడ్డి.. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆప్‌ను నాశనం చేయాలని బీజేపీ చూస్తోంది. బీజేపీతో కలిస్తే ఎలాంటి కేసులు ఉండవు. అలాగే, కేజ్రీవాల్ పేరు చెప్పిన తర్వాతే మాగుంట రాఘవకు బెయిల్ ఇచ్చారు. ఇప్పుడు మాగుంట శ్రీనివాస్‌కు టీడీపీ టికెట్ ఇచ్చారు. బీజేపీతో పొత్తులో భాగంగానే ఇదంతా జరిగింది. ఆయన ఇప్పుడు మోదీ ఫొటో పట్టుకుని ఓట్లు అడుగుతున్నారు' అని కామెంట్స్ చేశారు. ఇదిలా ఉండగా.. లిక్కర్ స్కాం కేసులో ఆర్నెల్ల పాటు తీహార్ జైల్లో ఉన్న సంజయ్ సింగ్‌కు సుప్రీంకోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేయడం తెలిసిందే. వైద్య పరీక్షల అనంతరం ఆయన గురువారం రాత్రి విడుదలయ్యారు. ఆప్ కార్యకర్తలు వెంట ర్యాలీగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసానికి వెళ్లారు. కేజ్రీవాల్ భార్య సునీతను కలిసి ఆమెకు పాదాభివందనం చేశారు. అనంతరం పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడారు.

# హైదరాబాద్‌లో గ్లోబల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ యొక్క కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన జయేష్ రంజన్

**హైదరాబాద్:** తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనున్న కార్పొరేట్ కనెక్షన్లు జయేష్ రంజన్ హైదరాబాద్‌లో ప్రారంభించనున్న గ్లోబల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ యొక్క కొత్త అధ్యాయాన్ని ప్రారంభించనున్నారుకార్పోరేట్ కనెక్షన్‌లు, వ్యాపార-నిర్మాణ సంబంధాలను పెంపొందించుకోవడానికి, అధునాతన వృత్తిపరమైన అభివృద్ధి అవకాశాలను పొందేందుకు మరియు పీర్ అడ్వైజరీ గ్రూపులలో పాల్గొనేందుకు నాయకులు కనెక్ట్ అయ్యే గ్లోబల్ కమ్యూనిటీ తెలంగాణలో తన కార్యకలాపాలను విస్తరించ నున్నట్లు కంపెనీ ఈ రోజు నగరం లో విడుదల చేసిన ఒక పత్రియాకా ప్రకటనలో తెలిపింది Mr. జయేష్ రంజన్, తెలంగాణ ప్రభుత్వంలోని పరిశ్రమలు & వాణిజ్యం (I&C) మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (IT) శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ. మరియు గౌరవ అతిథి శ్రీ. S.P. రెడ్డి, ఛైర్మన్ & MD, టెర్మినస్ గ్రూప్ శనివారం సాయంత్రం నగరంలో జరిగే కార్యక్రమంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించనున్నట్లు కార్పొరేట్ కనెక్షన్‌ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు S. శరద్ మహేశ్వరి, కమలేష్ గుప్తా మరియు కె.వి.టి రమేష్ ప్రకటించారు. దాదాపు 100 మంది అతిథులు కార్పొరేట్ కనెక్షన్‌ల సభ్యులతో పాటు అనేక మంది అవుట్‌స్టేషన్ అతిథులు లాంచ్ ఫంక్షన్‌లో పాల్గొంటారని భావిస్తున్నారు. మేము భారతదేశంలోని 18 నగరాల నుండి డైరెక్టర్లు & సభ్యుల ఉనికిని కలిగి ఉన్నాము మరియు గ్లోబల్ మార్కెట్ ప్రెసిడెంట్ రాబర్ట్ గెర్వైస్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా వీడియో సందేశాలను తెలియజేయనున్నారుఈ కొత్త చాప్టర్ లో 18 మంది వ్యక్తులు/వ్యాపార యజమానుల ప్రారంభ సభ్యత్వంతో ప్రారంభించబడుతుందని, కార్పొరేట్ కనెక్షన్‌ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శరద్ మహేశ్వరి మాట్లాడుతూ, వారు ఒక్కో అధ్యాయానికి 25 మంది సభ్యత్వాన్ని పరిమితం చేస్తున్నట్లు తెలిపారు.కార్పొరేట్ కనెక్షన్స్ కెనడా ప్రధాన కార్యాలయం మరియు ప్రపంచ ఉనికిని కలిగి ఉంది. కార్పొరేట్ కనెక్షన్లు 29 దేశాలు మరియు 65 నగరాల్లో 4 ఖండాల్లో విస్తరించి ఉన్నాయి.ఇది సాటిలేని సంభావ్యత మరియు స్కేలబిలిటీతో వేగంగా విస్తరిస్తున్న వ్యాపారంలో భాగం కావడానికి ఇష్టపడే విజయవంతమైన మరియు ముందుకు ఆలోచించే వ్యాపార యజమానులు మరియు నాయకుల సంఘం అవుతుంది. దీని కలయిక వలన ప్రపంచానికి ప్రత్యేకమైన మరియు అసమానమైన యాక్సెస్ లభిస్తుంది.

# నియోజకవర్గ సమగ్రాభివృద్ధి ధ్యేయం: మండలి బుద్ధ ప్రసాద్

అవనిగడ్డ: గడిచిన అయిదేళ్లుగా వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వెనుకబాటు తనానికి గురైన అవనిగడ్డ నియోజక వర్గ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తా నని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు.. జనసేన పార్టీ లో చేరిన అనంతరం అవనిగడ్డ లో తొలి సారి మీడియాతో మాట్లాడారు. భయపెట్టి పాలన సాగుతోందని, ఎవరి కీ అభిప్రాయం చెప్పే స్వేచ్ఛ లేకుండా పోయిందని. చివరకు ప్రతిపక్షాల సమావేశాలకు వెళ్ళే వారిని బెదిరిం చడం చేశారని ఇలాంటి పాలనను అంతమొందించిప్రతీ మనిషి స్వేచ్ఛను కాపాడటం, భయ రహితులను చేయ డం లక్ష్యమన్నారు.ప్రభుత్వ కార్యాల యాలకు వెళ్ళే వారికి న్యాయం జరు గుతుందన్న నమ్మకం, ధర్మ బద్ద పాలన ఇవ్వడం కూటమి లక్ష్యమని, ప్రజల అభిప్రాయాలు నా ఎజెండా అని అన్నారు.ఈ అయిదేళ్ళు ఏమి జరిగిం దో అందరూ చూసారని, అలాంటి పాలనకు చరమగీతం పాడేందుకే టిడిపి, జనసేన, బీజీపీ ఏకమయ్యా యన్నారు.

# జీలకర్ర వాటర్ తీసుకుంటే ఏమౌతుందో తెలుసా....?



చాలా మందికి ఉదయం లేవగానే పొట్ట నొప్పినట్లుగా , ఉబ్బినట్లుగా, రాత్రి తిన్న ఆహారం అరగనట్లుగా భావిస్తూ ఉంటారు. అలాంటివారు పరగడుపున జీలకర్ర తినడం అలవాటు చేసుకోవాలి. వీటిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. ఖాళీ కడుపుతో తినేటప్పుడు రోజంతా ఆహారాన్ని మరింత ప్రభావవంతంగా విచ్ఛిన్నం చేస్తాయి. కడుపు ఉబ్బరం సమస్యలకు పూర్తిగా చెక్ పెట్టేస్తాయి. కొందరికి కడుపులో యాసిడ్ ఫామ్ అయినట్లుగా అనిపించిన ఇబ్బంది పెడుతూ ఉంటుంది. ఎసిడిటీ సమస్యతో బాధపడేవారు ఎవరైనా ఈ జీలకర్రను తమ ఆహారంలో భాగం చేసుకుంటే సరిపోతుంది. ఖాళీ కడుపుతో వాటిని తీసుకోవడం ద్వారా, మీరు ఎసిడిటీ అసౌకర్య భావాలకు వీడ్కోలు చెప్పవచ్చు. రోగనిరోధక శక్తి: జీలకర్రతో రోగనిరోధక శక్తిని కూడా పెంచుకోవచ్చు, ఈ చిన్న మూలకాలు మీ శరీరం , సహజ రక్షణను బలోపేతం చేయడంలో సహాయపడే రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా పని చేస్తాయి. ఖాళీ కడుపుతో జీరా గింజలతో చేసే వాటర్ ను తీసుకోవడం వలన రోగనిరోధక వ్యవస్థను బలంగా మార్చుకోవచ్చు.అంతేకాకుండ చాలా మంది శరీరాన్ని డీటాక్సిన్ చేయడానికి మార్కెట్లోని ఏవేవో డ్రింక్స్ తాగుతూ ఉంటారు. అలా కాకుండా జీలకర్ర ఈ విషయంలో చాలా అద్భుతంగా పని చేస్తుంది.వీటిని నీటిలోమరిగించి ఖాళీ కడుపుతో తీసుకున్నప్పుడు టాక్సిన్స్‌ను తొలగించే అద్భుతంగా పని చేస్తుంది. మీరు పునరుత్తేజిత అనుభూతిని కలిగి ఉంటారు. రోజూ ఈ డ్రింక్ తాగాలనే కోరిక కూడా కలుగుతుంది. బరువు తగ్గిస్తుంది: మీరు బరువు తగ్గాలి అనుకుంటే , ఈ సమయంలో మీకు జీలకర్ర బాగా ఉపయోగపడుతుంది. జీలకర్ర మీ జీవక్రియను పెంచుతుంది. ఖాళీ కడుపుతో తీసుకున్నప్పుడు రోజంతా కేలరీలను మరింత ప్రభావవంతంగా బర్న్ చేయడం మీ శరీరానికి సాధ్యపడుతుంది. బరువు తగ్గడతంలో సహాయపడుతుంది.చాల మంది తెలియక బరువు తగ్గడానికి ఎన్నో రకాలైన ప్రయత్నాలు చేస్తుంటారు . కానీ అలా చేయకుండా జీలకర్రవాడుకోవడం చాల మంచిది.

# ఆరోగ్యంగా ఉండాలంటే వేసవిలో ఎంత నీరు తాగాలి?



దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండలు మండటం మాత్రమే కాదు మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందట.అందుకే ఈ సమయంలో శరీరాన్ని డీహైడ్రేట్ గా ఉంచుకోవాలి. అందుకోసం ప్రతి రోజూ తగినంత నీరు తాగాలి. నీటితో శరీరాన్ని డీహైడ్రేషన్ సమస్యను నివారించుకోవచ్చు. అయితే సీజన్ ను బట్టి నీటిని సేవించాలట. శీతాకాలంలో తక్కువ నీరు తీసుకోవడం వల్ల కూడా బాడీ హైడ్రేట్ గా ఉంటుంది. కానీ వేసవిలో మాత్రం చాలా నీరు అవసరం.అయితే నీరు శరీరానికి ఎంత అవసరం? ఎప్పుడు ఎక్కువ తీసుకోవాలి? ఎప్పుడు తక్కువ తీసుకోవాలి అనే వివరాలను కూడా పరిశీలిద్దాం. వేసవిలో ప్రతి ఒక్కరూ హైడ్రేటెడ్ గా ఉండాలంటే ప్రతిరోజూ కనీసం 2.5 నుంచి 3 లీటర్ల వరకు నీటిని తీసుకోవాలట. అంతేకాదు కిడ్నీలో రాళ్లు వంటి సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చట.ప్రతిరోజు తగినన్ని నీటిని తీసుకోవడం వల్ల రాళ్ల సమస్య వచ్చే సమస్యనే ఉండదంటున్నారు యూరాలజిస్టులు. నీటి కొరత ఉంటే ఎలక్ట్రోలైట్ సమతుల్యత దెబ్బతింటుందట. వీటిన్నింటిని నివారించాలంటే మీరు ఎక్కువ నీరును తీసుకోవాల్సిందే. శరీరంలో ఉన్న వ్యర్థ పదార్థాలను మూత్రం రూపంలో తొలగించడంలో సహాయపడుతుంది నీరు. అందుకే అవసరాన్ని బట్టి నీరు తీసుకోవాలి అంటున్నారు నిపుణులు. కిడ్నీలో రాళ్ల సమస్యలు ఉంటే మరింత ఎక్కువ నీటిని సేవించాలట. వేసవిలో కేవలం నీరు తాగితే మాత్రమే సరిపోదట. సీజన్ కు అనుగుణంగా ఆహారం కూడా తీసుకోవాలి. వేసవిలో ప్రజలు ద్రవపదార్థాలను చేర్చుకోవాలి. దీనివల్ల శరీరంలో ద్రవాల పరిమాణం సమతుల్యంగా ఉంటుంది. దీనివల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# ఈ జ్యూసుతో బీపీని కంట్రోల్ చేయవచ్చు




మనలో చాలా మంది రక్తపోటు సమస్యతో బాధ పడుతున్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్.. ఈ వ్యాధులన్నీ, ఒక్కసారి వస్తే.. జీవితాంతం వారిని ఇబ్బంది పెడతాయి. సరైన పోషకాహారం ద్వారా మనం వాటిని నియంత్రించాలి. రక్తపోటు మరింత పెరగకుండా నిరోధించే ఈ జ్యూస్ లను తీసుకోవాలి. అవేంటో ఇక్కడ చూద్దాం.. రోజూ 250 మి.లీ బీట్‌రూట్ జ్యూస్‌ని తీసుకుంటే అధిక రక్తపోటు సమస్యను క్రమంగా తగ్గించుకోవచ్చు. కొన్ని నివేదికలు ప్రతిరోజూ బీట్‌రూట్ జ్యూస్‌ని తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నాయి. వీటిలో నైట్రిక్ ఆక్సైడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో కలిసిపోయి రక్తపోటును తగ్గిస్తుంది. ఇతర పండ్ల రసాలతో కలిపినప్పుడు, బీట్‌రూట్ జ్యూస్ హైడ్రేటింగ్ డ్రింక్‌గా మారుతుంది. రోజూ ఒక యాపిల్ తింటే డాక్టర్ ని కలవాల్సిన అవసరం లేదని చాలా మంది అంటున్నారు. కాబట్టి, మీ రక్తపోటు సమస్యను తగ్గిస్తుంది. యాపిల్ జ్యూస్‌లో పాలీఫెనాల్స్ , ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఫ్లేవనాయిడ్స్ రక్తనాళాలను సడలిస్తాయి. యాపిల్స్‌లోని పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది.

# ఉల్లిపాయలు తింటే ఆ అవయవాలకు చాలా మంచిది..!




ఉల్లిపాయలు లేకుండా ఏ కూరలు వండుకోరు. ఉల్లిపాయ కూరలో వేస్తేనే రుచికరంగా ఉంటుంది. ముఖ్యంగా ఉల్లిపాయను రసంలో కానీ, పెరుగులో వేసుకుని ఎక్కువ తింటుంటారు. ఇదిలా ఉంటే.. ఉల్లిపాయలు తినడం ద్వారా శరీరంలోని కొన్ని భాగాలకు చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే బయోయాక్టివ్ లక్షణాలు శరీరంలోని కొన్ని అవయవాల పనితీరును మెరుగుపరుస్తాయి.. అంతేకాకుండా వాటి కణాలను పెంచుతాయి. అంతే కాకుండా.. ఉల్లిపాయలో ఉండే సల్ఫర్, జింక్ సమ్మేళనం విభిన్నంగా పని చేస్తుంది. దీంతో.. అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. 1. కాలేయం: ఉల్లిపాయ తినడం వల్ల శరీరంలోని రెండు భాగాలకు చాలా మేలు జరుగుతుంది. ముందుగా కాలేయానికి చాలా మంచిది. ఉల్లిపాయ తినడం వల్ల కాలేయ కణాల పనితీరును వేగవంతం చేస్తుంది. NIH నివేదిక ప్రకారం.. ఈ సల్ఫర్ అధికంగా ఉండే కూరగాయ కాలేయ కణాలలో మంటను తగ్గిస్తుంది. తరువాత అది కాలేయు పనితీరును మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా.. ఉల్లిపాయ కొవ్వు కాలేయ సమస్యను నియంత్రించడంలో సహాయపడుతుంది. దానిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కొవ్వు లిపిడ్‌లను తగ్గించి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. 2. చిన్న ప్రేగు: చిన్న ప్రేగు సమస్యలకు ఉల్లిపాయల వినియోగం చాలా రకాలుగా ఉపయోగపడుతుంది. ఇది ప్రీబయోటిక్స్ లాగా పనిచేస్తుంది. ఇందులో.. గట్ మైక్రోఫ్లోరాకు ఆహారంగా ఉపయోగపడే ఆహారాలు కలిగి ఉంటాయి. ఉల్లిపాయలు.. చిన్న ప్రేగులలో మంచి బ్యాక్టీరియాను ప్రోత్సహించడానికి ప్రీబయోటిక్స్ ఉపయోగం పనిచేస్తుంది. ఇది ప్రేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా.. ఉల్లిపాయలో ఒక ప్రత్యేక విషయం ఉంది.. ఉల్లిపాయ తినేటప్పుడు ఇది ఫ్రక్టాన్స్‌గా పనిచేస్తుంది.. ఇది ప్రేగు కార్యకలాపాలను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి, ఈ రెండు అవయవాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఉల్లిపాయను తినాలి. ఈ సల్ఫర్ అధికంగా ఉండే కూరగాయ కాలేయ కణాలలో మంటను తగ్గిస్తుంది. తరువాత అది కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా.. ఉల్లిపాయ కొవ్వు కాలేయ సమస్యను నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా.. ఉల్లిపాయలో ఒక ప్రత్యేక విషయం ఉంది.. ఉల్లిపాయ తినేటప్పుడు ఇది ఫ్రక్టాన్స్‌గా పనిచేస్తుంది.. ఇది ప్రేగు కార్యకలాపాలను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి, ఈ రెండు అవయవాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఉల్లిపాయను తినాలి.

# మేడిపండు తినడం వల్ల ఆ సమస్యలు దూరం..!!




మన పూర్వీకుల నుంచి మేడి పండు చెట్టుకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తూ ఉండేవారు.. ఆయుర్వేదంలో కూడా ఈ చెట్టుకి పండుకి మంచి ప్రాధాన్యత కలిగి ఉంది.. ముఖ్యంగా వీటి బెరడులు, పాలు, పండ్లు కూడా ఎన్నో ఆరోగ్య సమస్యలను సైతం దూరం చేస్తాయి. ఎన్నో రకాల మందులుగా కూడా వీటిని ఉపయోగిస్తూ ఉన్నారు.. ముఖ్యంగా ఫైల్స్ సమస్య తో ఇబ్బంది పడేవారు మేడిపండు ద్వారా వాటికి చెక్ పెట్టవచ్చు..మేడిపండు నుండి పండు, పాలు, పొడి రూపంలో కూడా వీటిని ఉపయోగించుకోవచ్చు.. ఈ పండు తో పాటు చెట్టు బెరడు పాల వల్ల కూడా చాలా ప్రయోజనాలు కలిగి ఉంటాయని నిపుణులు వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా హేమరాయిడ్స్ తో ఇబ్బంది పడుతున్న వారికి గాయాలు అయితే రక్తస్రావం అవుతుంది.. కాబట్టి కాస్త తడి దూది పైన మేడిపండు కాయ నుంచి వచ్చిన పాలను పూసి ఆ గాయాల పైన ఉంచితే ఉపశమనం లభిస్తుంది. నోటి పుండ్లతో బాధపడేవారు మేడిపండు చెట్టు నుంచి బెరడు తో తయారుచేసిన కషాయాన్ని తాగడం వల్ల మంచి ఫలిస్తుంది.. ఎవరికైనా విరేచనాలతో ఇబ్బంది పడుతుంటే మేడిపాలను 8 నుంచి 10 చుక్కలు నీటిలో కలుపుకొని తాగడం వల్ల వాటి నుంచి బయటపడవచ్చు. మూత్ర సంబంధిత రుగ్మాలతో ఇబ్బంది పడేవారు రోజుకు రెండు చొప్పున మేడిపండ్లను తింటే చాలా ప్రయోజనం కలుగుతుందట.. మధుమేహ వ్యాధి గ్రహస్తులు మేడి పనులను ఎండబెట్టి లోపల ఉండే గింజలను తీసి పొడిగా చేసుకొని.. ఆ పొడితో కలుపుకొని పాలు తాగడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఎవరైనా బలహీనతతో ఇబ్బంది పడేవారు మాగిన మేడి పనులను జ్యూస్ చేసుకుని తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి.. అయితే ఎక్కువగా మేడి పనులు తినడం వల్ల కూడా కడుపులో నులిపురుగులు పెరిగా అవకాశం ఉంటుంది. మేడిపండ్లు చూడడానికి తినడానికి రుచిగానే అనిపిస్తాయి.. ఇవి దొరకని వారు అంజీర పండు తిన్న మంచిదే.

# నోటి బ్యాక్టీరియాతో పెద్ద పేగు క్యాన్సర్



పెద్ద పేగు క్యాన్సర్‌కు అసలు కారణం నోటిలోని బ్యాక్టీరియానే అని శాస్త్రవేత్తలు తెలిపారు. ఇప్పటికే నోటి శుభ్రత విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, లేకపోతే ఇది అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతుందని వైద్యులు హెచ్చరించారు.కాగా నోటిని శుభ్రంగా ఉంచుకోకపోతే, నోట్లో బ్యాక్టీరియా ఫామ్ అయ్యి, పెద్ద పేగు క్యాన్సర్ తయారవుతుందంట. అమెరికాలోని ఫ్రెడ్ హచ్ క్యాన్సర్ సెంటర్ పరిశోధకులు చేసి అధ్యయనంలో నోటి శుభ్రత పాటించని వారిలో పెద్ద పేగు క్యాన్సర్ ఉన్నట్లు, వారి కణితుల్లో నోటి బ్యాక్టీరియా ఉన్నట్లు వారు గుర్తించినట్లు తెలిపారు. అంతే కాకుండా సూక్ష్మజీవి నోటి నుంచి గట్?లోకి ఎలా వెళ్తోంది, ఇది క్యాన్సర్ పెరుగుదలకు ఎలా కారణమవుతుందనే విషయాలను వారు కనుగొన్నారు. ఇక నోటి బ్యాకీరియా లేని వారితో పోలిస్తే ఉన్న వారిలో రోగనిరోధక శక్తి చాలా తక్కువగా ఉన్నట్లు, ఇది వారి గట్‌పై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వారు పేర్కొన్నారు.

# అవిసె గింజలు.. ఉపయోగాలెన్నో...!



వేసవికాలం వచ్చిందంటే ముందుగా గుర్తొచ్చేది అవిసె గింజలే.. వీటిని వేసవికాలం వచ్చింది అంటే చాలామంది తినడానికి, తాగడానికి ఉపయోగిస్తారు.. ఈ మధ్యకాలంలో మరీ ముఖ్యంగా అవిసె గింజలను డైట్ లో కూడా చేర్చుకుంటున్నారు.పోషకాలకు పవర్ హౌస్ లాంటివి అవిసె గింజలు. మీరు కూడా అధిక బరువుతో బాధపడుతున్నట్లయితే ఈ చిట్కాని పాటిస్తే చాలా చక్కని ఉపయోగాలు ఉంటాయి. ఒక అధిక బరువే కాదు మలబద్ధకం సమస్యతో బాధపడే వారు కూడా అవిసె గింజలను తీసుకోవచ్చు. వీటిల్లో ఫాస్పరస్ , ఐరన్, మెగ్నీషియం, కాపర్ , సెలీనియం, జింక్, ఫోలేట్ , ఫైబర్, విటమిన్ బి, ప్రోటీన్ , ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ , యాంటీ ఆక్సిడెంట్ ఇలా ఎన్నో పోషకాలు మనకు అవిసె గింజల్లో ఉంటాయి.. ఆరోగ్యం విషయంలో ఇది ఒక అద్భుతమైన వనరు అని చెప్పవచ్చు.. ముఖ్యంగా అవిసె గింజలను రాత్రి నీటిలో నానబెట్టి ఉదయాన్నే తీసుకుంటే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఇందుకోసం ముందుగా ఒక గ్లాస్ తీసుకొని అందులో ఒక టేబుల్ స్పూన్ అవిసె గింజలు వేసి వాటర్ తో రెండుసార్లు శుభ్రం చేయాలి.. ఆపై గ్లాస్ నిండా వాటర్ పోసుకొని.. మూత పెట్టి రాత్రంతా నానబెట్టాలి.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టుకున్న అవిసె గింజలను నీటితో సహా తీసుకోవాలి. ఇక అవిసె గింజల్లో ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది.. ఆకలి కోరికను అణిచివేస్తాయి.. అవిసె గింజలు తినడం వల్ల అధిక బరువు ఊబకాయం వంటి సమస్య ఉన్నవారు త్వరగా బరువు తగ్గవచ్చు. మీరు కూడా అధిక బరువుతో బాధపడుతున్నట్లయితే ఈ చిట్కాని పాటిస్తే చాలా చక్కని ఉపయోగాలు ఉంటాయి. ఒక అధిక బరువే కాదు మలబద్ధకం సమస్యతో బాధపడే వారు కూడా అవిసె గింజలను తీసుకోవచ్చు.. ఈ గింజలను నీటిలో నానబెట్టి ఉదయాన్నే తీసుకోవడం వల్ల అధిక బరువుతో పాటు మలబద్ధకం సమస్య కూడా దూరం అవుతుంది.. జీర్ణ వ్యవస్థ కూడా చురుగ్గా పనిచేస్తుంది.

# విశ్వక్ సేన్‌కు తారక్ ఝలక్



సినిమా ఇండస్ట్రీలో కొంతమంది యువ హీరోలు మిగతా హీరోలతో కూడా చాలా క్లోజ్ గా ఉంటారు సినిమా ఇండస్ట్రీలో కొంతమంది యువ హీరోలు మిగతా హీరోలతో కూడా చాలా క్లోజ్ గా ఉంటారు. ఇక మరికొందరు ఫ్యాన్ బాయ్ మూమెంట్స్ కూడా షేర్ చేసుకుంటూ ఉంటారు. టాలెంటెడ్ యువ హీరో విశ్వక్ సేన్ నందమూరి హీరో జూనియర్ ఎన్టీఆర్ కు అభిమాని అని అందరికీ తెలిసిన విషయమే. విశ్వక్ సినిమా ఏది రిలీజ్ అయిన కూడా ఎన్టీఆర్ ఫ్యాన్స్ నుంచి కూడా పాజిటివ్ రియాక్షన్స్ వస్తూ ఉంటాయి. గతంలోనే చాలాసార్లు ఎన్టీఆర్ కు తాను వీర అభిమానిని అంటూ విశ్వక్ సేన్ తెలియజేశాడు. ఇక రీసెంట్ గా విశ్వక్ గామి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సినిమాకు మంచి టాక్ వచ్చిన విషయం తెలిసిందే. ఇక మంచు మనోజ్ ఉస్తాద్ షోలో పాల్గొన్న విశ్వక్ ఎవరికి తెలియని ఒక విషయాన్ని తెలియజేశాడు. అంతేకాకుండా అతనితో జూనియర్ ఎన్టీఆర్ కు ఉన్న బాండింగ్ గురించి కూడా అర్థమయ్యేలా చెప్పడం విశేషం. సినిమా ఇండస్ట్రీలో ఏ సెలబ్రెటీ తో పార్టీని బాగా ఎంజాయ్ చేశారని మనోజ్ అడిగాడు. ఇక విశ్వక్ సమాధానం ఇస్తూ.. ఒకరోజు జూనియర్ ఎన్టీఆర్ అన్నతో ఫార్మ్ హౌస్ పార్టీలో పాల్గొన్నాను. అయితే మరుసటి రోజు ఉదయమే నాకు షూటింగ్ ఉంది అని బయలుదేరడానికి లేచాను. కానీ ఎన్టీఆర్ మాత్రం కాస్త గర్జిస్తూ.. బైటో.. అసలు నాట్ అలౌడ్ అంటూ కూర్చోబెట్టారు. అది నాకు చాలా మెమొరబుల్ పార్టీ అని విశ్వక్ సేన్ తెలియజేశాడు. ఈ యువ హీరో ఆ విషయాన్ని ఎంతో సరదాగా నవ్వుతూ చెప్పడంతో వారి మధ్యలో ఉన్న అనుబంధం ఎంత స్ట్రాంగ్ గా ఉందో చెప్పవచ్చు. అలాగే విశ్వక్ కు గతంలో బాలకృష్ణ సినిమాలోఒక కీలకమైన రోల్ చేసే అవకాశం వచ్చినా చేయలేదు. ఎందుకంటే తనకు బాలయ్య గారు అంటే చాలా ఇష్టం అని మొదటిసారి ఆయనతో కలిసి నటిస్తే ఇంకాస్త ఎక్కువ టైమింగ్ ఉన్న రోల్ చేయాలని ఉన్నట్లుగా విశ్వక్ తెలిపాడు. దుబాయ్ లో మన యంగ్ హీరోలు ఇలా.. ఇక విశ్వక్ ఇటీవల వచ్చిన గామి సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. ఈ సినిమాకు మొదటి రోజే సాలిడ్ బాక్స్ ఆఫీస్ కలెక్షన్స్ వచ్చాయి. ఇక వీకెండ్ లోనే దాదాపు పెట్టిన పెట్టుబడి వెనక్కి తెచ్చిన గామి వీకెండ్ తర్వాత మరింత లాభాలను అందిస్తోంది. ఇక లైనప్ లో ఈ టాలెంటెడ్ హీరోకు మరిన్ని క్రేజీ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ముఖ్యంగా నెక్స్ట్ అతను గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే సినిమాతో రాబోతున్నాడు. ఆ సినిమా కూడా సాంగ్స్ తో టీజర్ తో పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేసుకుంది.

# గేమ్ ఛేంజర్ ఫస్ట్ సాంగ్ రిలీజ్ అప్పుడే..



తమిళ డైరెక్టర్ శంకర్ డైరెక్షన్‌లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చేస్తున్న పొలిటికల్ డ్రామా 'గేమ్ ఛేంజర్'పై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే చాన్నాళ్లుగా ఈ మూవీ షూటింగ్ నడుస్తూనే ఉంది. కానీ ఎలాంటి అప్‌డేట్ కూడా లేకపోవడంతో ఫ్యాన్స్ కాస్త డీలా పడిపోయారు. దీంతో చెర్రీ అభిమానులకి మ్యూజిక్ డైరెక్టర్ థమన్ ఓ అప్‌డేట్ ఇచ్చారు. రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా ఫ్యాన్స్‌కి ఫుల్ ఖుషీ ఇచ్చే న్యూస్ చెప్పారు. రామ్ చరణ్ పుట్టినరోజు నాడు 'గేమ్ ఛేంజర్' నుంచి మొదటి సింగిల్‌ను విడుదల చేస్తారంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది. దీనిపై ప్రొడక్షన్ హౌస్ నుంచి ఎలాంటి ప్రకటన రాకపోయే సరికి ఫ్యాన్స్ కాస్త డౌటు పడ్డారు. కానీ తాజాగా ఈ విషయాన్ని థమన్ కన్ఫర్మ్ చేశారు. మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున 'గేమ్ ఛేంజర్' ఫస్ట్ సాంగ్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. 'సూపర్ సింగర్' ఫినాలేకి గెస్టుగా వచ్చిన థమన్ ఈ షోలోనే అప్‌డేట్ ఇచ్చారు. అయితే ఇది 'జరగండి.. జరగండి' పాటేనా లేక మరొకటా అన్నది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఈ సినిమా షూటింగ్ కొత్త షెడ్యూల్ త్వరలోనే వైజాగ్‌లో జరగనుంది. కియారా అద్వానీ ఇందులో హీరోయిన్‌గా నటిస్తుంది. ఎస్ జే సూర్య, శ్రీకాంత్, అంజలి, జయరామ్, నవీన్ చంద్ర వంటి నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# హిట్ కాంబో రిపీట్



తలపతి విజయ్ ఇటీవల పొలిటికల్ పార్టీ అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా సినిమాలకి కూడా ఫుల్ స్టాప్ పెట్టేస్తున్నట్లు కూడా ప్రకటించారు. అయితే ఇప్పటికే సైన్ చేసిన ప్రాజెక్టులు మాత్రం ఫినిష్ చేస్తానన్నారు. అందులో భాగంగా వెంకట్ ప్రభు దర్శకత్వంలో 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' (ది గోట్) అనే చిత్రంలో విజయ్ నటిస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటిస్తుంది. అయితే ఈ చిత్రం గురించి తాజాగా మరో అప్‌డేట్ సోషల్ మీడియాలో తిరుగుతోంది. తాజా రూమర్స్ ప్రకారం ది గోట్ చిత్రంలో త్రిష ఓ స్పెషల్ రోల్ చేస్తున్నట్లు తెలుస్తోంది. చిన్న అతిథి పాత్రలో ఆమె కనిపించబోతున్నట్లు టాక్. అయితే ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన ఏం రాలేదు. ఇటీవల విజయ్ సరసన 'లియో' చిత్రంలో త్రిష నటించింది. చాలా ఏళ్ల తర్వాత మరోసారి లియోలో వీరిద్దరూ జోడి కట్టారు. ఇక ది గోట్ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అర్చన కలపతి, కలపతి ఎస్ అఘోరం, కలపతి ఎస్ గణేష్, కలపతి ఎస్ సురేష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో జయరామ్, స్నేహ, లైలా, యోగిబాబు, వీటీవీ గణేష్, అజ్మల్ అమీర్, మైక్ మోహన్, వైభవ్, ప్రేమ్, అజయ్ రాజ్, అరవింద్ ఆకాష్ వంటి నటీనటులు యాక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం యువన్ శంకర్ రాజా సమకూరుస్తున్నారు.

తెలుగులో కూడాఇక త్రిష విషయానికొస్తే తెలుగులో విశ్వంభర సినిమాలో మెగాస్టార్ చిరంజీవి పక్కన యాక్ట్ చేస్తుంది. అలానే వెంకటేష్-అనిల్ రావిపూడి కాంబోలో రాబోతున్న మరో చిత్రంలో కూడా త్రిషను తీసుకుంటున్నట్లు సమాచారం. ఇలా ఒకప్పుడు తెలుగులో స్టార్ హోదా అనుభవించిన త్రిష మరోసారి పెద్ద హీరోలతో ఛాన్సులు అందుకుంటుంది. ఇక తమిళ్‌లో కూడా కమల్ హాసన్ 'థగ్ లైఫ్' చిత్రంలో త్రిష హీరోయిన్‌గా నటిస్తుంది. మణిరత్నం దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక అంతకుముందు మణిరత్నం తీసిన పొన్నియన్ సెల్వన్ సిరీస్‌లో త్రిష తన నటనతో అదరగొట్టింది. స్టార్ క్యాస్టింగ్ ఉన్న ఈ సిరీస్‌లో త్రిష మెయిన్ హైలెట్ అయింది. ఐశ్వర్య రాయ్ అందానికి గట్టి పోటీ ఇస్తూ త్రిష కనిపించిన తీరు ఫ్యాన్స్‌కి బాగా నచ్చింది. ఇలా అటు తమిళ్, ఇటు తెలుగులో మళ్లీ బిజీగా మారిపోయింది త్రిష. తెలుగులో త్రిష కోసం మిగిలిన సీనియర్ హీరోలు కూడా లైన్‌లో ఉన్నట్లు టాక్.

# పూరి ఎమ్మెల్యే 'తమ్ముడు' కూడా ఇండస్ట్రీలో!

డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ ఇండస్ట్రీలో ఎదిగిన వైనం తెలిసిందే. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చి ఆకాశన్నందుకునే స్థాయికి ఎదిగాడు. డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ ఇండస్ట్రీలో ఎదిగిన వైనం తెలిసిందే. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చి ఆకాశన్నందుకునే స్థాయికి ఎదిగాడు. పూరి దర్శకుడిగా సక్సెస్ అయిన తర్వాత అతడి చిన్న తమ్ముడు సాయిరాం శంకర్ ని కూడా పరిశ్రమకి తీసుకొచ్చి హీరోని చేసాడు. అతడు హీరోగా కొన్ని సినిమాలు చేసాడు. త్వరలో వెయ్ దరువెయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అలాగే పూరి తనయుడు ఆకాష్ కూడా హీరో అయ్యాడు. ఆకాష్ హీరోగా



నిలదొక్కుకునే ప్రయత్నాల్లో ఉన్నాడు. మరి పరిశ్రమకి తీసుకొచ్చింది వీళ్లిద్దరినేనా? అంటే వీళ్లిద్దరి కంటే ముందుగా రెండవ తమ్ముడు ఉమా శంకర్ గణేష్ తీసుకొచ్చాడుట. పూరి ఇండస్ట్రీకి రాగానే అతడితో పాటు గణేష్ ని కూడా తీసుకొచ్చా డుట. కొంత కాలం పూరి వద్దనే ఉన్నాడుట. అప్పుడు గణేష్ కి 21 ఏళ్లు ఉండొచ్చు. కానీ కొంత కాలం ఉండి మళ్లీ ఊరెళ్లిపోయాడుట. అక్కడ అనుకోకుండా గ్రామ సర్పంచ్ గా పోటీ చేయాల్సి రావడంతో పోటీ చేయడం గెలవడం జరిగిందిట. అలాగని అతనికి రాజకీయాలంటే ఆసక్తి కాదని కాదు. అప్పుడలా జరిగిందని సాయిరాం శంకర్ తెలిపాడు. ఆ తర్వాత పూరి జగన్నాథ్ దర్శకుడిగా సక్సెస్ అవ్వడంతో రాజకీయాల్లో అతడి బ్యాకప్ ని చూసి టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేని చేసినట్లు చెప్పుకొచ్చాడు. తమ కుటుంబం ఈరోజు ఉన్నత స్థానంలో ఉందంటే దానికి కారణం పూరి అన్నయ్యేనని సాయిరాం తెలిపాడు. తనకి సక్సెస్ లేకపోతే తమకి ఎలాంటి ఐడెంటిటీ ఉండేది కాదని...సాధారణ జీవితం ఉండేదని తెలిపాడు. సాయిరాం శంకర్ తొలి సినిమాని పూరి జగన్నాథ్ స్వీయా దర్శకత్వంలో నిర్మించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత సాయిరాంకి ఇండస్ట్రీలో అవకాశాలొచ్చాయి. ప్రస్తుతం ఉమాశంకర్ గణేష్ వైకాపా పార్టీలో ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# కిరణ్ అబ్బవరం, రహస్య నిశ్చితార్థం..



రాజా వారు రాణి వారు రీల్ జంట.. రియల్ జంటగా మారారు. కిరణ్ అబ్బవరం, రహస్యల ఎంగేజ్మెంట్ బుధవారం నాడు ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ ఎంగేజ్మెంట్ వేడుకలు జరిగాయి. వీటికి సంబంధించిన ఫోటోలు నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నాయి. కిరణ్ అబ్బవరం, రహస్య గోరక్‌ల ఎంగేజ్మెంట్ బుధవారం (మార్చి 13) ఘనంగా జరిగింది. రాజా వారు రాణి గారు సినిమాతో కిరణ్ అబ్బవరం, రహస్యలు తెరపైకి వచ్చారు. ఆ సినిమా ప్రయాణంలోనే మొదలైన స్నేహం ప్రేమగా మారింది. ఈ నాలుగైదేళ్ల రహస్యంగా ఈ విషయాన్ని ఉంచారు. కానీ కిరణ్ అబ్బవరం రహస్యల డేటింగ్, ప్రేమ వ్యవహారం మీద ఎప్పుడూ ఏదో ఒక రూమర్ వినిపిస్తూనే వచ్చింది. ఆ రూమర్లే ఇప్పుడు నిజం అయ్యాయి. కిరణ్ అబ్బవరం, రహస్యల ఎంగేజ్మెంట్ అంటూ రెండు మూడు రోజుల నుంచి నెట్టింట్లో వార్తలు వైరల్ అవుతూనే వచ్చాయి. బుధవారం నాడు బంధుమిత్రుల సమక్షంలో ఈ వేడుక ఉంటుందని చెప్పుకొచ్చారు. చాలా ప్రైవేట్‌గా ఈ ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారని, ఎటువంటి ఆర్భాటాలకు వెళ్లడం లేదని అన్నారు. ఇక ఇప్పుడు కిరణ్ అబ్బవరం, రహస్యల ఎంగేజ్మెంట్ ఫోటోలు, వీడియోలు అయితే నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతున్నాయి. కిరణ్ అబ్బవరం, రహస్యల పెళ్లి ఆగస్టులో ఉంటుందని సమాచారం. ఇప్పుడు ఎంగేజ్మెంట్ చేసుకున్న కిరణ్ అబ్బవరం.. ఈ లోగా తన కమిట్మెంట్లను పూర్తి చేసి, సినిమాలన్నీ కంప్లీట్ చేసి పెళ్లి పీటలపై కూర్చోనున్నాడు. ఆ తరువాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇస్తాడని తెలుస్తోంది. కిరణ్ అబ్బవరం ఈ మధ్య బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటలేకపోతోన్నాడు. డిజాస్టర్లతో కిరణ్ అబ్బవరం తన అభిమానుల్ని నిరాశ పరుస్తున్నాడు. ఇప్పుడు కిరణ్ అబ్బవరం ఓ పీరియాడిక్ డ్రామాను చేస్తున్నాడన్న సంగతి తెలిసిందే.

# మళ్లీ ఇదెక్కడి ట్విస్టు



యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న మిరాయ్ సినిమా షూటింగ్ హనుమాన్ చిత్రం రిలీజ్ కు ముందు కొంత భాగం జరిగింది. హనుమాన్ మూవీ.. బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. రూ.25 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కి రూ.300 కోట్లకుపైగా రాబట్టి లాభాల పంట పండించింది. ఇక ఈ సినిమాతో టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా క్రేజ్ ఓ రేంజ్ లో పెరిగిపోయింది. ఇప్పటికే పలు చిత్రాలతో ఆకట్టుకున్న తేజ.. హనుమాన్ మూవీతో పాన్ ఇండియా స్టార్ అయిపోయారు. అయితే హనుమాన్ మూవీ తర్వాత తేజ సజ్జా కొత్త సినిమాపై టాలీవుడ్ సినీ ప్రియుల్లో మంచి ఆసక్తి నెలకొంది. మరోవైపు, హనుమాన్ తో వచ్చిన క్రేజ్ ను కంటిన్యూ చేయడానికి తేజ కూడా ఆచితూచి అడుగులేస్తున్నారు. ఇక తేజ సజ్జా ప్రస్తుతం మిరాయ్ అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. హనుమాన్ మూవీ రిలీజ్ కు ముందే ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు యంగ్ హీరో. యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న మిరాయ్ సినిమా షూటింగ్ హనుమాన్ చిత్రం రిలీజ్ కు ముందు కొంత భాగం జరిగింది. స్టార్ హీరోలు మంచు మనోజ్, దుల్కర్ సల్మాన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ మూవీ కొత్త షెడ్యూల్ త్వరలో మొదలవుతుంది. ఇప్పుడు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పలు వార్తలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా స్టోరీలో కొన్ని మార్పులు చేస్తున్నారట మేకర్స్. స్క్రిప్ట్‌లో చాలా భాగం మార్చుతున్నారట.హనుమాన్ మూవీతో తేజ సజ్జాకు వచ్చిన క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నారట. గోవాలో మిరాయ్ టోటల్ స్క్రిప్ట్ కు మరమ్మతులు చేస్తున్నారట. కొత్తగా భారీ యాక్షన్ సీక్వెన్స్ ను యాడ్ చేస్తున్నారట. ఇప్పటికే షూట్ చేసిన సీన్లను కూడా రీషూట్ చేయనున్నారట. దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ ఇదే జరుగుతుందని సినీ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. మిరాయ్ మూవీలో తేజ సజ్జా సరసన ఇంకా ఎవరు నటించనున్నారో ఫిక్స్ కాలేదని తెలుస్తోంది. విలన్ గా మంచు మనోజ్ అలరించనున్నారు. మరో లీడ్ రోల్ లో దుల్కర్ సల్మాన్ సందడి చేయనున్నారు. రూ.40 కోట్ల భారీ బడ్జెట్‌తో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తుండగా.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. ఇక ఈ మూవీ తర్వాత జై హనుమాన్ షూటింగ్ లో తేజ సజ్జా పాల్గొనున్నట్లు సమాచారం.

# వెంకటేష్ రెండవ కుమార్తె పెళ్లి

ఆ తర్వాత పెళ్లి తేది విషయాలేవి మీడియాకి లీక్ అవ్వలేదు. తాజాగా మార్చి 15న పెళ్లి తేదీగా నిశ్చయిం చినట్లు తెలుస్తోంది. దగ్గుబాటి ఇంట పెళ్లి భాజాలు మ్రోగుతున్నాయా? వెంకటేష్ రెండవ కుమార్తె హయవాహిని వివాహం తేదీ ఫిక్సైందా? అంటే అవుననే తెలుస్తోంది. గత ఏడాది అక్టోబర్ లో విజయవాడకు చెందిన వ్యక్తితో హయ వాహిని నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. ఆ వేడుకకు టాలీవుడ్ నుంచి చిరంజీవి..మహేష్ కూడా హాజరయ్యారు. ఆ వేడుక ఎంతో నిరాడంబరంగా జరిగింది. కుటుంబ సభ్యులు.. సన్నిహితులు..స్నేహితుల సమక్షంలో ఆవేడుక జరిగింది. ఆ తర్వాత పెళ్లి తేది విషయాలేవి మీడియాకి లీక్ అవ్వలేదు. తాజాగా మార్చి 15న పెళ్లి తేదీగా నిశ్చయిం చినట్లు తెలుస్తోంది. అంటే రేపే వివాహం జరుగుతుందని తెలుస్తుంది. హైదరాబాద్ లో ఈ వివాహం జరుగుతుంది. అయితే ఈ విషయాలేవి ఇంతవరకూ మీడియాలో ఎక్కడా లీక్ కాలేదు.



ఇప్పటికే మెహందీ..సంగీత్ వంటి కార్యక్రమాలు కూడా షురూ అయినట్లు తెలుస్తోంది. రామానాయుడు స్టూడియోలోనే అన్ని రకాల ఏర్పాట్లతో పెళ్లి వేడుకలు జరుగుతున్నాయి. ఇందులో కుటుంబ సభ్యులు.. స్నేహితులు..సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. గట్టి భద్రత మధ్య వేడుకలు జరుగుతున్నాయి. మీడియాకి ఆహ్వానం లేనట్లు తెలుస్తోంది.

వెంకటేష్ ఇంట పెళ్లి అంటే హడావుడి ఉంటుంది. సెలబ్రిటీలు కూడా పెద్దగా ఎవరూ ఉండరు. ఆ కుటుంబానికి బాగా కావాల్సిన వారు తప్ప ఇంకెవ్వరు కనిపించరు. అలాగే మీడియాలో ఎలాంటి ప్రచారం హడావుడి కూడా ఉండదు. ఇలాంటి ప్రచారాలకు ఆ కుటుంబం దూరంగా ఉంటుంది. పైగా కుమార్తెలు కూడా సినిమా రంగంలో లేకపోవడంతో తొలి నుంచి ఈ రకమైన ఆర్భాటాలకు దూరంగానే ఉన్నారు.

# ముచ్చటగా మూడోసారి జోడీగా



స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే హిట్ చూసి చాలా కాలమే అయిపోయింది. ఎందుకంటే వరుసగా రాధేశ్యామ్, బీస్ట్, ఆచార్య, కిసీకా భాయ్ కిసీకా జాన్ ఇలా పూజా చేసిన ప్రతి సినిమా బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్‌గా నిలిచింది. 2020లో త్రివిక్రమ్-అల్లు అర్జున్ కాంబోలో వచ్చిన 'అల వైకుంఠపురంలో' సినిమానే పూజాకి చివరి హిట్. దీంతో ఈ బ్యూటీకి ఆఫర్లు కూడా తగ్గిపోయాయి. అయితే తాజాగా ఎక్కడ చివరి హిట్ చూసిందో మళ్లీ అక్కడే మొదలుపెట్టే పనిలో పడింది పూజా. కాస్త లేటు అయినా సరే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో మరోసారి జతకట్టే ఛాన్స్ కొట్టేసిందట పూజా. అల్లు అర్జున్ ప్రస్తుతం సుకుమార్ తీస్తున్న 'పుష్ప ది రూల్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ మూవీని ఆగస్ట్ 15న రిలీజ్ చేయబోతున్నారు. ఇది పూర్తయిన వెంటనే బన్నీ చేతిలో మూడు ప్రాజెక్టులు ఉన్నాయి. త్రివిక్రమ్, సందీప్ రెడ్డి వంగా, బోయపాటి శీనులతో సినిమాలు చేసేందుకు అల్లు అర్జున్ ఎప్పుడో ఫిక్స్ అయ్యారు. అయితే స్టార్ డైరెక్టర్ అట్లీతో కూడా అల్లు అర్జున్ ఒక మూవీ చేయబోతున్నట్లు రూమర్స్ వచ్చాయి. దీనిపై అట్లీ కూడా రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం బన్నీ ఆలోచన ప్రకారం అట్లీతోనే మొదటగా సినిమా చేస్తారని టాక్ నడుస్తోంది. ఎందుకంటే అట్లీ పాన్ ఇండియా లెవల్లో 'జవాన్'తో బంపర్ హిట్ కొట్టేశారు. దీంతో బన్నీ కూడా అదే రేంజ్‌లో పాన్ ఇండియా మూవీ చేయాలని చూస్తున్నారు. కనుక అట్లీ సినిమాతోనే ఇది సెట్ అవుతుందని అనుకుంటున్నారట.

అయితే ఈ మూవీకి అనిరుధ్ సంగీతం అందించనుండగా పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించనున్నట్లు సమాచారం. గతంలో అల్లు అర్జున్‌తో డీజే, అలవైకుంఠపురములో సినిమాలు చేసింది పూజా. మరి ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ రూమర్ నిజమైతే బన్నీతో ముచ్చటగా హ్యాట్రిక్ సినిమా చేస్తుందన్నమాట. అన్నీ వర్కవుట్ అయితే పూజా బన్నీతో బంపర్ ఆఫర్ కొట్టేసినట్లేనంటూ ఫ్యాన్స్ అంటున్నారు. అతి త్వరలోనే అట్లీ-బన్నీ సినిమాపై అనౌన్స్‌మెంట్ రాబోతుందట. పుష్ప 2 ఇక బన్నీ విషయానికొస్తే ప్రస్తుతం పుష్ప 2 రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నారు. రష్మిక మందున ఇందులో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ మూవీలో ఫహాద్ ఫాజిల్, జగపతిబాబు, అనసూయ, రావు రమేష్, ధనుంజయ వంటి నటీనటులు కీలకపాత్రలు పోషిస్తున్నారు.

గరుడ వార్త

ఆదివారం, ఏప్రిల్ 7, 2024

# మందుల ధరల పెంపుపై కేంద్రం మంత్రి క్లారిటీ....!



మందుల ధరలు పెంచుతున్నట్లు వస్తున్న వార్తలను ప్రభుత్వం ఖండించింది. ప్రస్తుతం నిత్యావసర మందుల ధరలను పెంచేది లేదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం నిత్యావసర మందుల ధరలను పెంచబోమని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు.టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం స్వల్పంగా పెరిగిన దృష్ట్యా 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిత్యావసర ఔషధాల ధరలను పెంచబోమని చెప్పారు. కేంద్ర మంత్రి హామీ ఇస్తూ.. ఇది 'మోదీ జీ హామీ' అని చెప్పారు. మందుల ధరల పెంపుపై అడిగిన ప్రశ్నకు సంబంధించి.. ఇది పూర్తిగా తప్పని అన్నారు. మందుల ధరల్లో ఎలాంటి పెంపుదల ఉండదు. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) ఏటా టోకు ధరల సూచిక (డబ్ల్యుపిఐ) ఆధారంగా షెడ్యూల్ చేసిన మందుల గరిష్ట ధరలను సవరిస్తుంది అని మంత్రి చెప్పారు. NPPA కెమికల్స్ అండ్ పెట్రోకెమికల్స్ శాఖ, రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం కింద పనిచేస్తుంది. ఎన్‌పిపిఎ పర్యవేక్షించి అవసరమైన మందుల ధరలను డబ్ల్యుపిఐ ఆధారంగా నిర్ణయిస్తుందని మాండవ్య చెప్పారు. ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు ధరలు పెరుగుతాయని, తగ్గినప్పుడు ధరలు తగ్గుతాయని చెప్పారు. ఈ ఏడాది ద్రవ్యోల్బణం పెరగలేదని మాండవ్య అన్నారు. ఇది కేవలం 0.005. అందువల్ల కంపెనీలు ఈ ఏడాది ధరలను పెంచవు. డ్రగ్ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్2013 నిబంధనల ప్రకారం, మందులు షెడ్యూల్డ్, నాన్-షెడ్యూల్డ్ ఫార్ములేషన్‌లుగా వర్గీకరించబడ్డాయి. నాన్-షెడ్యూల్డ్ ఫార్ములేషన్ల విషయంలో, తయారీదారు ధరను నిర్ణయించే స్వేచ్ఛ ఉందని మంత్రి చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిత్యావసర మందుల ధరలు పెరగవు. గత 30 ఏళ్లలో పోటీ ధరలకు అధిక నాణ్యత గల జనరిక్ మందులను తయారు చేయడంలో భారతీయ ఔషధ పరిశ్రమ అగ్రగామిగా అవతరించడం గమనార్హం. ప్రస్తుతం నిత్యావసర మందుల ధరలను పెంచబోమని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు.టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం స్వల్పంగా పెరిగిన దృష్ట్యా 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిత్యావసర ఔషధాల ధరలను పెంచబోమని చెప్పారు. కేంద్ర మంత్రి హామీ ఇస్తూ.. ఇది 'మోదీ జీ హామీ' అని చెప్పారు. మందుల ధరల పెంపుపై అడిగిన ప్రశ్నకు సంబంధించి.. ఇది పూర్తిగా తప్పని అన్నారు.


## లగ్జరీ మాన్షన్‌ను విక్రయించిన ఇషా అంబానీ..

### భారీ ధరకు కొనుగోలు చేసిన హాలీవుడ్ స్టార్ జంట



ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ముద్దుల తనయ ఇషా అంబానీ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. రిలయన్స్ రీటైల్స్ వ్యాపారాన్ని విజయవంతంగా నడిపిస్తూ తండ్రికి తగ్గ తనయగా పేరు సంపాదించుకుంది. ఇక ఇషాకు ప్రముఖ బిజినెస్ మెన్ ఆనంద్ పిరమాల్‌తో వివాహం జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ జంటకు సంబంధించి ఓ వార్త ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. ఈ జంటకు విదేశాల్లో అత్యంత విలువైన ప్రాపర్టీస్ ఉన్న విషయం తెలిసిందే. అయితే, లాస్‌ఏంజెల్స్‌లో ఉన్న ఓ మాన్షన్‌ను ఇషా - ఆనంద్ జంట విక్రయించినట్లు సమాచారం. అత్యంత విలాసవంతమైన ఇంద్రభవనంలాంటి ఈ మాన్షన్‌ను అమెరికన్ స్టార్ సింగర్ జెన్నీఫర్ లోపేజ్ బెన్ అఫ్లెక్ జంట కొనుగోలు చేసిందంట. ఈ ఇంటిని దక్కించుకునేందుకు గతేడాది జూన్‌లో జెన్నీఫర్ జంట రూ.500 కోట్లకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. లాస్ ఏంజెల్స్‌లోని బెవర్లీ హిల్స్ నడిబొడ్డున ఉన్న ఈ మాన్షన్‌ను 38,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 5.2 ఎకరాల్లో నిర్మించారు. ఇందులో మొత్తం 12 బెడ్‌రూమ్‌లు, 24 బాత్‌రూమ్‌లు, ఒక ఇండోర్ పికిల్‌బాల్ కోర్ట్, జిమ్, సెలూన్, స్పాలు, 155 అడుగుల పొడవైన ఇన్ఫినిటీ పూల్, అవుట్‌డోర్ కిచెన్ వంటివి ఉన్నట్లు తెలిసింది. ఇక ఈ మాన్షన్‌తో ఇషా అంబానీకి ఉన్న అనుబంధం చాలా ప్రత్యేకమైనదిగా చెప్పొచ్చు. ఎందుకంటే 2022లో ఇషా తన ప్రెగ్నెంట్ టైమ్ మొత్తం తల్లి నీతా అంబానీతో కలిసి ఈ ఇంట్లోనే గడిపిందట. అదే ఏడాది నవంబర్‌లో ఇషా ఇద్దరు పిల్లలు కృష్ణ, ఆదిత్యకు జన్మనిచ్చింది.

## ఆల్‌టైమ్ హైకి బంగారం ధరలు!



స్పాట్ మార్కెట్‌లో పరుగులు పెడుతున్న బంగారం ధరలు.. రోజుకో రికార్డును సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలోనే గురువారం మరో ఆల్‌టైమ్ హైని గోల్డ్ రేట్లు చేరుకున్నాయి. హైదరాబాద్‌లో ఏకంగా 99.9 స్వచ్ఛత (24 క్యారెట్) కలిగిన 10 గ్రాముల పసిడి విలువ మునుపెన్నడూ లేనివిధంగా రూ.70,470గా నమోదైంది. బుధవారం తులం రూ.760 ఎగిసి తొలిసారి రూ.70,000 మార్కును దాటిన విషయం తెలిసిందే. 22 క్యారెట్ కూడా అంతకుముందు రోజుతో పోల్చితే రూ.500 పెరిగి రూ.64,100 నుంచి రూ.64,600లకు చేరింది. ఇక గత నెల 29న ఏకంగా 10 గ్రాముల పుత్తడి రేటు రూ.1,420 ఎగబాకడం గమనార్హం. 22 క్యారెట్ రేటూ రూ.1,300 ఎక్కింది. ఈ నెల 1న కూడా రూ.930, రూ.850 చొప్పున పుంజుకున్నాయి. ఇదిలావుంటే ఢిల్లీలో గురువారం రూ.850 పెరిగి రూ.70,050 వద్ద 24 క్యారెట్ గోల్డ్ ధర స్థిరపడింది. పెండ్లిళ్ల సీజన్ కావడం, అంతర్జాతీయ మార్కెట్ నుంచి అనుకూల సంకేతాలు వస్తుండటంతో దేశీయ మార్కెట్‌లో ధరలు రోజుకింత పెరుగుతూపోతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. బంగారం ధరలతోపాటు వెండి రేట్లూ దౌడు తీస్తున్నాయి. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో ధర రూ.82,000లుగా ఉన్నది. ఒక్కరోజే రూ.1,000 ఎగిసింది. బుధవారం రూ.2,000 ఎగబాకింది.

## ఏడాది క్రితం రూ.17వేల కోట్లకు అధిపతి..

# ఇప్పుడు జీరో... బైజూస్ రవీంద్రన్ పరిస్థితి ఇదీ...!



ఒకప్పుడు ప్రపంచంలోనే మోస్ట్ వాల్యూడ్ ఎడ్‌టెక్ కంపెనీగా ఉన్న బైజూస్ ఇప్పుడు పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతోంది. తీవ్ర ద్రవ్య కొరతను ఎదుర్కొంటోంది. సంస్థలోని ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి. ఒకానొక సమయంలో ఉద్యోగులకు జీతాలు చెల్లించేందుకు తాను ఎంతో ఇష్టంగా కట్టుకున్న ఇంటిని కూడా తాకట్టు పెట్టేందుకు బైజూస్ రవీంద్రన్ సిద్ధపడ్డాడు. అంతేకాదు విలువైన ఆస్తులనుకూడా అమ్ముకున్నట్లు తెలిసింది. అయితే, గతేడాది ఇదే సమయానికి ఆయన వేల కోట్లకు అధిపతిగా ఉన్నారు. రూ.17వేల కోట్ల నెట్ వర్త్‌తో ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా పేరు గడించాడు. ప్రపంచ కుబేరుల జాబితా ఫోర్బ్స్‌లో స్థానం సంపాదించుకున్నాడు. అయితే ఒక్క ఏడాదిలో అంతా తారుమారైపోయింది. వేల కోట్లకు అధిపతి నుంచి చేతిలో రూపాయి కూడా లేని దుస్థికి చేరడం గమనార్హం. తాజా ఫోర్బ్స్ జాబితాలో రవీంద్రన్ నికర విలువ ఏకంగా సున్నాకి పడిపోయింది. 2011 లో రవీంద్రన్ ఎడ్యుకేషన్ స్టార్టప్ బైజూస్‌ను స్థాపించిన విషయం తెలిసిందే. ఆన్ లైన్‌లో పాఠాలు బోధించే ఈ స్టార్టప్‌కు తొలినాళ్లలో ఆదరణ అంతంత మాత్రంగానే ఉండేది. అయితే, కరోనా కాలంలో ఈ సంస్థకు దశ తిరిగింది. దేశవ్యాప్తంగా లాక్ డౌన్ విధించడంతో బైజూస్ వాల్యూ ఒక్కసారిగా పెరిగింది. 2022లో ఏకంగా 22 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో రవీంద్రన్ ప్రపంచ కుబేరుడిగా అవతరించాడు. అయితే, కంపెనీ అనుసరించిన విధానాలు, సీఈవోగా రవీంద్రన్ తీసుకున్న నిర్ణయాలు బెడిసికొట్టి కంపెనీని నష్టాల్లోకి నెట్టాయి. ఎంత వేగంతో పైకి ఎదిగిందో.. అదే వేగంతో ఒక్కసారిగా బైజూస్ విలువ కుప్పకూలిపోయింది. వేల కోట్లకు అధిపతి అయిన ఆయన ఏడాది కూడా తిరగకముందే జీరోకు పడిపోవడం గమనార్హం. 2024-ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాను బుధవారం విడుదల చేసిన విషయం తెలిసిందే.

# టయోటా గ్లాంజా కార్లలో ఇంజిన్ ప్రాబ్లమ్స్.....!




జపాన్‌కు చెందిన ప్రముఖ కార్ల తయారీ కంపెనీ టయోటా తన ఉత్పత్తుల్లో ఒకటైన టయోటా గ్లాంజా మోడల్ కార్లను ఇండియాలో రీకాల్ చేసింది. మొత్తం 2019 ఏప్రిల్2నుంచి అక్టోబర్ 6,2019 వరకు తయారు చేయబడిన టయోటా గ్లాంజా మోడల్ కార్లలో ఫ్యుయెల్ పంప్ మోటార్ ప్రాబ్లమ్స్ ఉన్నాయని అంగీకరించింది.ఇండి యా మొత్తం అమ్ముడైన 2305 గ్లాంజా హ్యాచ్ బ్యాక్స్ కార్లలో ఇంజిన్ పరమైన లోపాలున్నాయని.. వాటిని రిపేర్ సరిదిద్దేందుకు రీకాల్ చేస్తున్నట్టు తెలిపింది. టయోటా గ్లాంజా నాలుగు వేరియంట్లలో వచ్చింది. ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్లతో E,S,G, V వేరియంట్లతో రూ.6.86 లక్షల నుంచి రూ 10 లక్షల ఎక్స్ షోరూమ్ ధరతో గ్లాంజా రేంజే విక్రయించబడ్డాయి. గత కొద్ది రోజుల క్రితమే మారుతి సుజుకీ కూడా 11,851 బాలెనో కార్లను ఇదే ఇంజిన్ సమస్యతో రీకాల్ చేసింది. ఇవి కూడా జూలై 30,2019 నుంచి నవంబర్ 1,2029 మధ్యలో తయారు చేయబడ్డాయి. గ్లాంజా, బాలెనో రెండు ట్విన్స్ లా ఉంటాయి.ఇవి చాలా పార్ట్స్ ను షేర్ చేసుకున్నాయి. టయోటా గ్లాంజా కార్లలో తరుచుగా ఫ్యుయెల్ పంప్ మోటార్ సమస్యలు ఎదుర్కొంటున్నాయి..దీంతో ఇంజన్ సడెన్ గా ఆగిపోవడం, స్టార్ట్ చేయడంలో ఇబ్బందులు వస్తున్నాయని కంపెనీ గుర్తించినట్లు తెలిపింది. రీకాల్ రూల్స్ ప్రకారం.. ఆయా కార్ల ఓనర్లకు సమాచారం ఇవ్వడం జరిగింది.

## ప్రతి గంటకు రూ. 5.43 కోట్ల ఆదాయం..

## మద్యం అమ్మకంలో రికార్డ్ సృష్టించిన ఆ ప్రభుత్వం

ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో ప్రతి గంటకు మద్యం అమ్మడం ద్వారా రూ. 5.43 కోట్లకు పైగా సంపాదించింది. మంగళవారం సమాచారం ఇస్తూ, ఎక్సైజ్, ప్రొహిబిషన్ సహాయ మంత్రి నితిన్ అగర్వాల్ మాట్లాడుతూ, 2023-24 ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వం సుమారు రూ. 47,600 కోట్లు ఆర్జించిందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఈ ఆదాయం రూ.41,250 కోట్లు. యూపీ ప్రభుత్వం మద్యం అమ్మకం ద్వారా సంపాదనలో అద్వితీయ రికార్డు సృష్టించింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో ప్రతి గంటకు మద్యం అమ్మడం ద్వారా రూ. 5.43 కోట్లకు పైగా సంపాదించింది. మంగళవారం సమాచారం ఇస్తూ, ఎక్సైజ్, ప్రొహిబిషన్ సహాయ మంత్రి నితిన్ అగర్వాల్ మాట్లాడుతూ, 2023-





24 ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సుమారు రూ. 47,600 కోట్లు ఆర్జించిందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఈ ఆదాయం రూ.41,250 కోట్లు.

## రూ.కోటి పైన ఇళ్లకే డిమాండ్!



**హైదరాబాద్ :** దేశంలో నివాస అమ్మకాల్లో కొత్త ట్రెండ్ మొదలయ్యింది. రూ.కోటి పైబడిన ఇళ్లకు అనుహ్యంగా డిమాండ్ పెరిగింది. ప్రస్తుత ఏడాది మార్చి 31తో ముగిసిన త్రైమాసికంలో దేశంలోని బెంగళూరు, ఎన్‌సిఆర్, హైదరాబాద్, ముంబయి, పూణె, చెన్నరు, అహ్మాదాబాద్, కోల్‌కత్తా తదితర ఎనిమిది పలు ప్రధాన నగరాల్లోని అమ్మకాలు, కొనుగోళ్లను రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ విశ్లేషణ చేసింది. గత మూడు నెలల్లో జరిగిన మొత్తం గృహాల అమ్మకాల్లో రూ.1 కోటి పైగా విలువ చేసినవే 40 శాతం వాటా కలిగి ఉన్నాయి. ఇందులో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది. కోటి రూపాయలకు పైగా విలువ కలిగిన ఇళ్ల అమ్మకాల్లో ఢిల్లీ అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు దేశంలో రూ.50 లక్షల్లోపు నివాస అమ్మకాలు తగ్గాయి. మరోవైపు రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి మధ్య ధర కలిగిన ఇళ్ల అమ్మకాలు 5 శాతం తగ్గి 28,424 యూనిట్లుగా చోటు చేసుకున్నాయి. గతేడాది 38 శాతంగా ఉన్న వీటి అమ్మకాలు 33 శాతానికి తగ్గాయి. రూ.కోటికి పైగా ధర కలిగిన ఇళ్ల అమ్మకాలు 2023 తొలి త్రైమాసికం (క్యూ1)లో 29 శాతం, క్యూ2లో 31 శాతం, క్యూ3లో 35 శాతం, క్యూ4లో 39 శాతం చొప్పున వాటాలు కలిగి ఉన్నాయని నైట్‌ఫ్రాంక్ తెలిపింది. 2024 మార్చి త్రైమాసికంలో దేశంలోని ఆయా ప్రధాన నగరాల్లో మొత్తంగా 9 శాతం వృద్ధితో 86,345 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. గతేడాది ఇదే కాలంలో 79,126 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. గడిచిన త్రైమాసికంలో రెండో సారి అత్యధిక అమ్మకాలు చోటు చేసుకున్నాయి. మొత్తం విక్రయాల్లో కోటికి పైగా ధర కలిగిన 34,895 నివాసాలు అమ్ముడయ్యాయని.. సంఖ్యాపరంగా గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 51 శాతం పెరిగాయని నైట్ ఫ్రాంక్ ఇండియా సిఎండి శిశిర్ బాలాజీ తెలిపారు. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన మార్చి త్రైమాసికంలో నివాసాలు, ఆఫీసు స్పేస్ అమ్మకాల్లో కీలక వృద్ధి చోటు చేసుకుందన్నారు. హైదరాబాద్ నివాస అమ్మకాలు 15 శాతం పెరిగి 9,550 యూనిట్లుగా నమోదయ్యాయి. 2023 ఇదే మార్చి త్రైమాసికంలో 8,300 యూనిట్ల విక్రయాలు జరిగాయి. మొత్తం విక్రయాల్లో కోటికి పైగా ధర కలిగిన 34,895 నివాసాలు అమ్ముడయ్యాయని.. సంఖ్యాపరంగా గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 51 శాతం పెరిగాయని నైట్ ఫ్రాంక్ ఇండియా సిఎండి శిశిర్ బాలాజీ తెలిపారు.

# టిడిపి మద్ధతు బిజెపికేనా?



హైదరాబాద్ : ఎంపి ఎలక్షన్ పోటీపై తెలంగాణ తెలుగుదేశం పార్టీకి క్లారిటీ రావడం లేదు. దీంతో ఆ పార్టీ నేతలు డైలమాలో పడుతున్నారు. ఏపిలో బిజెపితో మద్దతు ఉన్న క్రమంలో ఈ సారి బిజెపికే మద్దతు తెలిపే అవకాశా లు కనిపిస్తున్నాయని కొందరు చెబుతుంటే మరి కొందరు అధినేత నుండి వచ్చే ఆదేశాల కోసం నిరీక్షిస్తున్నారు%ూా% ఇందుకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తే%ూా% ప్రస్తుతానికి తెలంగాణ టి డిపికి అధ్యక్షుడు లేని పరిస్థితి ఒక వైపు ఉండగా, మ రో వైపు ఏపిలో అసెంబ్లీకి, లోక్ సభకు ఎ న్నికలు వచ్చాయి. ఈ క్రమంలో ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ఏపి ఎన్నికలకే పరిమితమవుతున్నారు.

తె లంగాణలో పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఇటీవలే బిఆర్ఎస్‌లో చేరిపోగా ఆ స్థానాన్ని అధినేత చంద్రబాబు ఇప్పటి వరకు భర్తీ చేయలేక పోయారు. ఏ పి రాజకీయాలు కీలకం కావడంతో ఆయ న ముందు ఏపిలో గెలిసి వద్దామని, ఆ తర్వాత వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు తెలంగాణపై దృష్టి సారిస్తామని చెప్పినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అటు ఏపిలో టిడిపితో బిజెపి జట్టు కట్టడంతో ఆ బంధం ఇక్కడ తెలంగాణలోనూ కొనసాగిస్తారా? లేక ఆ ఎన్నికల తర్వాత తీసుకునే నిర్ణ యం మేరకు ముందు కు వెళ్లాలా? అన్న దానిపై పార్టీ క్యాడర్‌కు ఇంకా క్లారిటీ రాలేదని అంటున్నారు. ఇదిలా ఉంటే ఎలాగూ ఏపిలో బిజెపితో పొత్తు కుదుర్చుకున్న నేపథ్యంలో తెలంగాణలోనూ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి పార్టీకే ఓట్లు వేయించేందుకు ముందుకు వెళ్లడమే తమ ముందున్న కర్తవ్యమని టి టిడిపి నేతలు చెబుతున్నారు.

**ఏపి ఎన్నికల నేపథ్యంలోనే..**


కాగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు ఏక కాలంలోనే లోక్‌సభ, అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతుండడంతో ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కేవలం ఏపిపైనే దృష్టి సారిస్తున్నారు. జనసేన, బిజెపితో పొత్తుపెట్టుకుని ఏపిలో ఎలాగైనా అధికారంలోకి వచ్చే దిశగా పావులు కదుపుతున్న ఆ పార్టీ అధిష్టానం తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో పోటీపై ముందుకు వెళ్లలేక పోతోంది. ఈ క్రమంలో బిజెపితో పొత్తు తమకు కలిసి వ స్తే భవిష్యత్తులో తెలంగాణలోనూ బిజెపితో కలిసి ముందుకు సాగుతామని మాత్రమే ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

ముఖ్యం గా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలంగాణ తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరి ఆరు మాసాలు గడిచినా ఇప్పటి వరకు ఆ స్థానం ఖాళీగానే ఉంది. మొన్న అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా.. నేడు లోక్‌సభ ఎన్నికలు వచ్చినా టి టిడిపి మాత్రం పోటీ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేక సతమతమవుతోంది. ఏపిలో తమ అధినేత చంద్రబాబు నాయు డు గెలిచాకే తెలంగాణపై దృష్టి సారించే అవకాశాలు ఉంటాయని..అప్పటిదాకా వేచి చూస్తామని కొందరు ఆ పార్టీ నేతలు చెబుతుండడం గమనార్హం.

**ఏపి ఎన్నికల కోసం టిడిపి నేతలు**

కాగా ఏపి ఎన్నికల ప్రచారం కోసం పలువురు తెలంగాణ టిడిపి నేతలు ఏపికి పయనమవుతున్నారు. ఇటీవల పలు జిల్లాలు పర్యటించిన అధినేత చంద్రబాబుకు మద్ద తు తెలిపి ఆయన ప్రచార కార్యాక్రమాల్లో పాల్గొని వచ్చారు. తాజాగా మరో సారి ఈ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నూ పాల్గొనుటకు వెళ్లున్నారు. టిడిపి సీనియర్ నేతలు బక్కని నర్సింహులు, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి, సీనియర్ నేత నన్నూరి నర్సిరెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ కాట్రగడ్డ ప్రసూనతో పాటు మరింత మంది సీనియర్లు ఏపి ప్రచారంలో పాల్గొని వస్తున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు, ఆయన సతీమణి భువనేశ్వరీ, పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌లను కలిసి ప్రచారంలో పాల్గొంటున్నా రు. రాబోయే ఎన్నికల్లో గెలుపు ఎన్‌డియేదే అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేస్తుండడంతో తెలంగాణలోనూ బిజెపితో కలిసి ముందుకు వెళ్లే అవకాశాలు ఉ ంటాయని ఆ పార్టీ నేతలే చెబుతుండడం విశేషం.

# యుపిఐ ద్వారా బ్యాంక్‌లో డబ్బు డిపాజిట్



ముంబై : యుపిఐ (యునిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్) విధానం ద్వారా బ్యాంకుల్లో డబ్బును డిపాజిట్ చేసే సౌకర్యాన్ని త్వరలో తీసుకురానున్నామని ఆర్‌బిఐ(భారతీయ రిజర్వు బ్యాంక్) గవర్నర్ శక్తికాం త దాస్ ప్రకటించారు. ఆర్‌బిఐ ఎంపిసి (ద్రవ్యపరపతి విధాన కమిటీ) సమీక్ష వివరాలను గవర్నర్ శక్తికాంత దా స్ మీడియాకు వెల్లడించారు. యుపిఐ సిస్ట మ్ ద్వారా కూడా బ్యాంకులో డబ్బులు డి పాజిట్ చేయవచ్చని, ఈ సదుపాయంతో ప్రాంతాలకు డబ్బు పంపే సమయం ఆదా అవుతుందని ఆయన వివరించారు.

ప్రస్తుతం నగదు తీసుకుని మెషిన్‌లో వేయాలి, మొత్తం ప్రక్రియ పూర్తయితేనే డబ్బు ఖాతాకు బదిలీ అవుతుంది. అయితే ద్వారా నగదు డిపాజిట్ల కు ఆర్‌బిఐ అనుమతినిచ్చిందని శక్తికాంత తెలిపారు. ప్రస్తుతం కార్డు రహి త నగదును ఎటిఎం నుంచి విత్‌డ్రా ప్రస్తుతం చాలా మంది వినియోగదారులు ఏటిఎంలలో డబ్బును డిపాజిట్ చేసేందుకు నగదుతోపాటు డెబిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. ఈ నగదు డిపాజిట్ యంత్రాలు బ్యాంకు ఉద్యోగుల పనిని తగ్గించడంలో ఎంతగానో దోహదం చేస్తున్నాయి. దీంతో బ్యాంకుల వద్ద పొడవైన క్యూలు కూడా తగ్గాయి. అందువల్ల ఈ సేవను మరింత విస్తరించాలని నిర్ణయించుకున్నామని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు.

**త్వరలో మార్గదర్శకాలు**

బ్యాంకులో యుపిఐ ద్వారా డబ్బు డిపాజి ట్ చేసేందుకు సంబంధించిన మార్గదర్శకాలను త్వరలో విడుదల చేస్తామని ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు. ప్రస్తుతం ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్ (పిపిఐ) ద్వారా యుపిఐ చెల్లింపును పిపిఐ జారీచేసేవారి వెబ్ లేదా మొబైల్ యాప్ ద్వారా మాత్రమే చేయవచ్చు. ఇప్పుడు పిపిఐ వాలెట్ ద్వారా యుపిఐ చెల్లింపు చేయడానికి థర్డ్ పార్టీ యుపిఐ యాప్‌ను అనుమతించే ప్రతిపాదన ఉంది. అంతేకాకుండా చిన్న లావాదేవీలకు కూడా డిజిటల్ చెల్లింపులు ప్రోత్సహిస్తామని గవర్నర్ అన్నారు.


**కొత్త వ్యవస్థ ఎలా పని చేస్తుంది?**

యుపిఐ ద్వారా నగదు డిపాజిట్ చేసే ఈ విధానం ప్రస్తుతం కొనసాగుతున్న విత్‌డ్రా ప్రక్రియను పోలి ఉంటుంది. ప్రస్తుతం కా ర్డ్‌లెస్ నగదును విత్‌డ్రా చేయాలనుకుంటే, యుపిఐ కార్డ్‌లెస్ నగదు ఎంపికను ఎంచుకోవాలి. దీని తర్వాత మొత్తాన్ని ఎంపిక చేసుకోవాలి. క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసిన తర్వాత యుపిఐ పిన్‌ను నమోదు చేయ డం ద్వారా డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. డబ్బులు డిపాజిట్ చేసే విధానం కూడా ఇదే విధంగా ఉండబోతోంది.

**ఇఎంఐ చెల్లించే వారికి ఊరట లేదు**

వడ్డీ రేట్లు తగ్గుతాయని ఆశించిన ఇఎంఐ చెల్లింపుదారులు, ప్రజలు నిరాశే ఎదురైం ది. ఆర్‌బిఐ సమీక్షలో బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ మరోసారి రెపో రేటును 6 మంది సభ్యులలో 5 మంది స భ్యులు రెపో రేటును మార్చకూడదని ఓటు వేశారు. రెపో రేటును 6.50 శాతం వద్ద స్థిరంగా ఉండనివ్వాలని ఎంపిసి నిర్ణయించినట్లు గవర్నర్ తెలిపారు. ఆర్‌బిఐ క్రీపో రేటులో ఎలాంటి మార్పు చేయకపోవడం ఇది వరుసగా ఏడోసారి. రిజర్వ్ బ్యాంక్ ఎంపిసి చివరిసారిగా రెపో రేటును 14 నెలల క్రితం 2023 ఫిబ్రవరిలో మార్చిం ది. అప్పట్లో రెపో రేటును 6.50 శాతానికి పెంచారు. ప్రస్తుతం రిటైల్ ద్రవ్యోల్బణం 5 శాతం పైన ఉండగా, 4 శాతం దిగువకు తీసుకోవాలని ఆర్‌బిఐ భావిస్తోంది. ఫిబ్రవ రి నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.09 శాతానికి తగ్గింది. మార్చి నెల గణాంకాలు ఇం కా విడుదల కాలేదు. డిసెంబర్ త్రైమాసికంలో జిడిపి వృద్ధి రేటు 8 శాతానికి పైగా ఉంది. మార్చి త్రైమాసికంలో మొత్తం ఆర్థి క సంవత్సరం 2023-24లో వృద్ధి రేటు 8 శాతం కంటే ఎక్కువగా ఉంటుందని అంచ నా. ప్రస్తుత సిరీస్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం కనిష్ట స్థాయికి దిగజారినప్పటికీ, ఆహార పదార్థాల పరంగా ద్రవ్యోల్బణం పరిస్థితి అనిశ్చితంగానే ఉందని గవర్నర్ చెప్పారు.

# ఇంట్లోకి కోతులు చొరబడితే ఆ అమ్మాయి ఏం చేసిందో తెలుసా!




ఆలయాల దగ్గర, యాత్రికులు తిరిగే చోట్ల కోతులు చేసే అల్లరి అంతా ఇంతా కాదు. చేతిలో ఉన్నవి లాక్కోవడం, అప్పుడప్పుడు మీదపడి రక్కడం వంటివి చేస్తూ ఉంటాయి. వీటిని చూస్తే చాలు చిన్న పిల్లలు హడలిపోతారు. ఉత్తరప్రదేశ్ లోని బస్తి అనే ఊళ్లో ఇలాంటి సంఘటనే జరిగింది. ఇంట్లోకి జొరబడిన కోతుల మూకను తరిమేందుకు పదమూడేళ్ల బాలిక భలే ఎత్తుగడ వేసింది. దాంతో కోతులు తోక ముడిచుకుని పారిపోయాయి. ఆ ఊళ్లో పంకజ్ ఓఝా అనే పెద్దాయన ఇంటికి బంధువులు వచ్చారు. కాసేపు ఇంట్లో గడిపిన తర్వాత అందరూ వెళ్లిపోయారు. వారిని దిగబెట్టేందుకు పంకజ్ కూడా వారి వెంట వెళ్లాడు. ఇంట్లో నికిత అనే 13 ఏళ్ల బాలిక, ఆమెకు మేనకోడలు వరసయ్యే 15నెలల బాలిక మాత్రమే మిగిలారు. పంకజ్ తదితరులు వెళ్లేటప్పుడు గేటు వేయకపోవడంతో ఒక కోతుల గుంపు నేరుగా ఇంట్లోకి వచ్చేసింది. కింద ఫ్లోర్ లో తినడానికి ఏమీ దొరక్కపోయేసరికి రెండో ఫ్లోర్ లోకి వచ్చాయి. అక్కడే నికిత తన మేనకోడలితో ఆడుకుంటోంది. కోతుల్ని చూడగానే నికితకు నోటమాటరాలేదు. అయితే కొన్ని క్షణాల్లోనే తేరుకుని, ఇంట్లో ఉన్న అమెజాన్ వాయిస్ సర్వీస్ పరికరం 'అలెక్సా'కు కుక్కలా మొరగమని ఆదేశాలు ఇచ్చింది. వెంటనే కుక్కలా శబ్దాలు వెలువడ్డాయి. దాంతో ఇంట్లో కుక్క ఉ ందనుకుని కంగారుపడిన కోతులు వెంటనే తోకముడిచాయి. ఈ సంఘటనపై పంకజ్ మాట్లాడుతూ తాము వెళ్తూ వెళ్తూ తలుపులు వేయకపోవడంతో కోతులు లోపలికి వచ్చాయన్నాడు. తన ఇంట్లోని ఎలక్ట్రానిక్ పరికరాలన్నింటినీ అలెక్సా తో అనుసంధానించామని, అలెక్సాకు కమాండ్ ఇవ్వడం తమ ఇంట్లో చాలా సాధారణ విషయమని చెప్పాడు. అయితే మొదటిసారిగా అలెక్సా ఇద్దరు పిల్లలను కాపాడిందని సంతోషం వ్యక్తం చేశాడు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా రాహుల్ ఎలా వచ్చారు? : కిషన్ రెడ్డి




హైదరాబాద్: వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణకు ఏ మొహం పెట్టుకుని వచ్చారో సమాధానం చెప్పాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల హామీలను గాలి కొదిలేసిందంటూ ఆయన విమర్శించారు. హామీలు అమలు చేయలేదు కానీ, హామీలకు మించి పెద్ద పెద్ద ప్రకటనలు, సభలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. శనివారం బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు కె.లక్షణ్‌లతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లతో మూడోసారి మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తుందని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ విశ్వ నాయకుడుగా గుర్తింపు పొందారని, దీంతో ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తోందని అన్నారు. ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ - అగ్లె బార్ (వచ్చే సారి) 400 సీట్స్ అని ప్రతి ఇంటింటా కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని, బిఆర్ఎస్ రోజురోజుకూ కనుమరుగవుతుందని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి రెండంకెల సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి మంచి భవిష్యత్తు ఉంది. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితిలో లేదు. గ్యారెంటీల గురించి గాలికి వదిలేశారు. గారడీ మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోంది. ఇచ్చిన హామీలు అమలు కాలేదు కానీ హామీల గురించి పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తున్నారు. ప్రచారాలు మాత్రమే చేస్తున్నారు. ముఖ్యమంత్రికి హామీల అమలుపై దృష్టి లేదు. పార్టీ ఫిరాయింపుల మీదే దృష్టంతా." అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్..ముగ్గురు నక్సల్స్ మృతి



ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దులలో శనివారం ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అడవులలో గాలింపు చర్యలలో ఉన్న భద్రతా బలగాలు, మావోయిస్టుల నడుమ కాల్పులు జరిగిన విషయాన్ని సీనియర్ పోలీసు అధికారి ఒక్కరు తెలిపారు. తెలంగాణకు చెందిన అత్యంత కీలకమైన యాంటీనక్సల్స్ దళం గ్రేహౌండ్స్ నక్సల్స్ సంచారం గురించి తెలియడంతో అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున గాలింపులకు దిగింది. ఛత్తీస్‌గఢ్ స్థానిక పోలీసు బలగాలు, ఇతర భద్రతా బలగాలు కలిసి సంయుక్తంగా రంగంలోకి దిగిన క్రమంలోనే పూజారి కంకెర్ అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిందని వెల్లడైంది. గ్రేహౌండ్స్ బలగాల ఆపరేషన్ క్రమంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అలర్ట్ అయింది. సరిహద్దుల్లో భద్రతను పెంచారు. సార్వత్రిక ఎన్నికల దశలో ఇటీవలి కాలంలో ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో పలు ఎన్‌కౌంటర్లు , నక్సల్స్ మృతి, ఇదే సమయంలో నక్సల్స్ నుంచి కూడా పేలుడులు, కాల్పుల ఘటనలు జరుగుతూ ఉండటంతో ఇరు రాష్ట్రాల అంతర్ సరిహద్దుల వెంబడి భయానక పరిస్థితి నెలకొంది. ఇప్పటి ఎదురుకాల్పుల్లో ముగ్గురు నక్సల్స్ మృతి చెందినట్లు, పలు ఆయుధాలు ఈ ప్రాంతంలో స్వాధీనపర్చుకున్నట్లు పోలీసు అధికారి తెలిపారు. ఈ ప్రాంతంలో లోతట్టు అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున నక్సల్స్ దళాల సంచారం ఉందని తెలియడంతో ఇప్పటికీ భద్రతా బలగాలు గాలింపు తీవ్రతరం చేశాయి. బీజాపూర్ జిల్లాలోనే ఈ వారం ఆరంభంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కనీసం 13 మంది నక్సలైట్లు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళా నక్సల్స్ కూడా ఉన్నారు.

# ప్రపంచ అత్యంత వృద్ధుడి జీవిత రహస్యం?



ఇంగ్లాండ్: ప్రపంచంలో జీవిస్తున్న అత్యంత ఏళ్ల వ్యక్తిని గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ ప్రపంచానికి పరిచయం చేసింది. యూట్యూబ్ ద్వారా వీడియో క్లిప్ ను షేర్ చేసింది. జాన్ అల్ఫ్రెడ్ టిన్నిస్ వుడ్ జీవించి అత్యంత వృద్ధుడని పేర్కొంది. ఆయన వయస్సు 111 ఏళ్లని తెలిపింది.

తాను అన్నేళ్లుగా జీవించి ఉన్న కారణాన్ని టిన్నిస్ వుడ్ బయటపెట్టాడు. 'అదంతా అదృష్టం కొద్దే%ూా%ఎవరైనా సరే ఎక్కువ కాలం జీవించొచ్చు లేక తక్కువ కాలం జీవించొచ్చు. దాన్ని ఎవరూ మార్చలేరు'అని చెప్పకొచ్చారు. "మీరు ఎక్కువగా త్రాగినా, తిన్నా, నడిచినా, ఒకవేళ ఏది ఎక్కువ చేసినా తప్పక మీరు బాధకు గురవుతారు' అని ఆయన అన్నారు. తన జీవితంలో చూసిన మార్పులను ఆయన ఇంటర్వ్యూ లో పంచుకున్నారు. తన జీవితమంతా ప్రపంచం మారుతుండడం చూశానని ఆయన చెప్పిన విషయాన్ని గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ తన బ్లాగ్ లో తెలిపింది. ప్రపంచం ఎల్లపుడూ మారుతోన్న విషయాన్ని ఆయన వెల్లడించారు. ప్రపంచం మెరుగుపడుతోందని, కానీ అంతగా మాత్రం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. టిన్నిస్ వుడ్ 1942లో తన భార్య బ్లాడ్ వెన్ ను వివాహమాడారు. వారిరువురు 44 ఏళ్ల దాంపత్య జీవితం గడిపారు. తర్వాత ఆయన భార్య మరణించింది. ఆయనకో కూతురు, నలుగురు మనుమలు, ముగ్గురు మునిమనుమలు ఉన్నారు. ఆయన వీడియోను గిన్నీస్ వరల్డ్ రికార్డు నిన్ననే (5 ఏప్రిల్ 2024) యూట్యూబ్ లో షేర్ చేసింది. అది పోస్ట్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు 43000 మంది చూశారు. అనేక మంది కామెంట్స్ కూడా పెట్టారు.

# ఎవరినో పిఎం, సిఎం చేయడానికి బిజెపి ఏర్పడలేదు: ఫడ్నవిస్



న్యూఢిల్లీ :ఎవరినైనా ప్రధానిని లేదా ముఖ్యమంత్రిని చేయడం కోసం భారతీయ జనతాపార్టీ ఆవిర్భవించలేదని, అందువల్ల పార్టీలో అంతర్గత చీలికలన్నవి ఎదురుకావని, మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ శనివారం వెల్లడించారు. దేశ చరిత్రలో తమ పార్టీయే ఏకైక జాతీయ పార్టీ అని, చీలిక అన్నది ఎప్పుడూ అనుభవం కాలేదని పేర్కొన్నారు. బీజేపీ 44వ సంస్థాగత దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలతో ఫడ్నవిస్ మాట్లాడారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను రూపొందించేందుకు ప్రధాని నరేంద్రమోడీ సైనికులుగా పార్టీ కార్యకర్తలు సమష్టిగా పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, వాజ్‌పాయ్, ఎల్‌కె అద్వానీ, మురళీ మనోహర్ జోషి నుంచి ప్రధాని మోడీ వరకు అందరూ పార్టీ పురోగతి కోసమే కృషి చేశారని వివరించారు.

# ఆతిశీకి ఎన్నికల కమిషన్ షోకాజ్ నోటీస్

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు, ఢిల్లీ మంత్రి ఆతిశీకి శు క్రవారం ఎన్నికల కమిషన్(ఈసీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బీజేపీలో చేరాలంటూఏ అత్యంత సన్నిహితుల ద్వారా ఆ పార్టీ తనను సంప్రదించిందంటూ ఆమె చేసిన వ్యాఖ్యలపై సోమవారం మధ్యాహ్నం లోగా సరైన ఆధారాలు చూపించాలని కోరింది. ఈ విషయంపై కొద్ది రోజుల క్రితం బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. బీజేపీలో చేరిక విషయంలో మీరు చేసిన వ్యాఖ్యలను సమర్థించుకోవాలని, అందుకు తగిన ఆధారాలు మీ వద్ద ఉన్నాయని మేం భావిస్తున్నాం. వాటిని ఈసీకి అందించాలని కోరుతున్నాం' అని ఈసీ తన నోటీసులో పేర్కొంది.



Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com